AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aakshithanews | akshithatelugudaily | epaper.aakshitha.com

సంపుటి : 16
సంచిక: 289

ఆదివారం సెప్టెంబర్ 27, 2026

SIMULTANEOUSLY PUBLISHED FROM NALGONDA | RANGAREDDY | HYDERABAD | KHAMMAM | WARANGAL | MAHABUB NAGAR | KARIMNAGAR | NIZAMABAD | AMARAVATHI

చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్ | పేజీలు : 08 | వెల: రూ.5.00

For ADVERTISE HERE !
తక్కువ ఖర్చుతో ... విశాల ప్రచారం
పుట్టినరోజు, పెళ్లిరోజు శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
కోర్ట్ నోటీసులు
పబ్లిక్ & కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనలకు....
Contact : 8341 855 444
9000 556 444

# గణేశ్ నిమజ్జనాల్లో అపశృతి

**13 మంది మృతి - డీజీపీ సీవీ ఆనంద్ విచారం**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
తెలంగాణ వ్యాప్తంగా గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినప్పటికీ.. పలు ప్రాంతాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సబ్ ఇన్‌స్పెక్టర్‌తో సహా 13 మంది మృతి చెందారని ఆయన పేర్కొన్నారు. మరో 26 మంది గాయపడ్డారని చెప్పారు.

తెలంగాణ మొత్తంలో 1.24 లక్షల గణేశ్ విగ్రహాలను బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసి, 10 రోజుల అనంతరం నిమజ్జనం చేశారని తెలిపారు. ఇక 3.5 లక్షల నుంచి 4 లక్షల వరకు విగ్రహాలను నివాసాలు, గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్‌మెంట్‌లలో ప్రతిష్టించారని పేర్కొన్నారు. నిమజ్జన వేడుకలకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడానికి, ఎటువంటి గొడవలు జరగకుండా చూడటానికి పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ తో పాటు భద్రతను కూడా పర్యవేక్షించారని వివరించారు.

అంత విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేసినప్పటికీ, ఈ దురదృష్టకర ప్రమాదాల్లో 13 మంది చనిపోవడం, 26 మంది గాయపడటం తీవ్ర విచారాన్ని నింపిందని డీజీపీ ఆవేదన వ్యక్తం చేశారు.

# హక్కుల గొంతుక ఐలమ్మ

**చాకలి ఐలమ్మకు సీఎం రేవంత్ నివాళులు**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
దొరల పాలనను ధిక్కరించి, వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ యోధురాలికి ఘనంగా నివాళులర్పించారు.

అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా, తెలంగాణ ప్రజా ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు.





# భారత్ గర్వించదగ్గ జాతిరత్నం!

- మన్మోహన్ సింగ్‌కు "భారత రత్న" ఇవ్వాలి
- ఢిల్లీలో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి
- కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్
- విప్రో సర్కిల్ మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను నిజం చేసి ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఢిల్లీలో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని విప్రో సర్కిల్ లో ఆయన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. కొన్ని సమయాల్లో రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. మౌనమునిలా దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ అంశాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళతామన్నారు. పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించాలని రాజ్యసభ సభ్యులకు సూచించారు. మన్మోహన్ సింగ్ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ముఖ్యమంత్రిగా తనకు గర్వకారణమని తెలిపారు.

**భారత దేశం గర్వించదగ్గ జాతిరత్నం**

భారత దేశం గర్వించదగ్గ జాతిరత్నం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతోనే ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నట్లు తెలిపారు. రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా ఏ పదవి చేపట్టినా ఆ పదవులకు ఆయన వన్నె తెచ్చారన్నారు. 1991 లో దివంగత ప్రధాని పీవీ నర్సింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పనిచేశారని, అప్పుడు ఆయన తీసుకువచ్చిన సంస్కరణలే దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకునేలా చేశాయని గుర్తు చేశారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని సీఎం తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన సంస్థలు హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి సేవలు అందిస్తున్నాయని, అలాంటి ప్రాంతంలో మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సముచితం అని భావించామని ముఖ్యమంత్రి చెప్పారు.

**తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర నెహ్రూ-పటేల్, సోనియా-మన్మోహన్**

చరిత్రలో తెలంగాణను రెండు భాగాలుగా చూస్తుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలిపి స్వాతంత్ర్యం అందించిన ఘనత తొలి ప్రధాని నెహ్రూ, వల్లభాయ్ పటేల్ ది అయితే... దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీ, ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ది అని సీఎం గుర్తు చేశారు. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ఆయన చేసిన సంతకాన్ని ఇక్కడ పదిలపరిచామని సీఎం తెలిపారు. మన్మోహన్ సింగ్ ఎన్నో సరళీకృత

మిగతా 2లో..

# కాళేశ్వరానికి మోక్షం!

**బ్యారేజీల పునర్జన్మకు ముహూర్తం**
**నవంబర్‌లో పనులు షురూ**
**2027 వరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనులు పూర్తి**
**అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందుకు డిజైన్లు**
**భద్రత, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదు**
**జాతీయ సాంకేతిక సంస్థల సూచనల మేరకే పనులు**
**మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమగ్ర పునరుద్ధరణ పనులను నవంబర్ రెండోవారంలో ప్రారంభించి, 2027 వర్షాకాలానికి



ముందే పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మూడు బ్యారేజీల భద్రతను పటిష్ఠం చేయడంతోపాటు వాటి నిర్వహణ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు అవసరమైన డిజైన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందని తెలిపారు.

హైదరాబాద్ బేగంపేటలోకి కుందన్ బాగ్‌లో ఉన్న తన అధికారిక క్యాంపు కార్యాలయంలో శనివారం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో బ్యారేజీల పునరుద్ధరణ ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

ప్రాజెక్టు డిజైనర్ రూపొందించిన పునరుద్ధరణ ప్రణాళికలో గ్రౌటింగ్ ద్వారా పునాదులను బలోపేతం చేయడం, స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించడం, కొత్తగా కట్-ఆఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలక పనులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వరద ప్రవాహ వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లలో ఉన్న లోపాలను సరిచేయడంతో పాటు

మిగతా 2లో..



# జెన్ జీ ఓటర్ల సునామి!

**2.73 కోట్ల మంది యువ ఓటర్లు !!**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**
కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) 2025లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియను ప్రారంభించినప్పటి నుంచి 18 నుంచి 28 ఏళ్ల వయస్సు గల

మిగతా 2లో..

# కురుమల అభివృద్ధికి కృషి

- పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**
గొల్ల కురుమల సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ



మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కరీంనగర్ జిల్లా పద్మనగర్ లోని ఇందిరా గార్డెన్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లా

మిగతా 2లో..



# ప్రతి పంచాయతీకి పక్కా భవనం

- రూ.1000 కోట్లతో 5118 పంచాయతీ భవనాలు
- ఇప్పటికే 3269 భవనాల పనులు 70 శాతం పూర్తి
- ఈ ఏడాదిలో అన్ని భవనాల నిర్మాణం పూర్తి చేసేలా లక్ష్యం
- 8000 గ్రామాల్లో మహిళాసంఘాల భవనాలు రూ.800 కోట్ల నిధులు
- హ్యామ్ రోడ్ల పనులు సకాలంలో పూర్తి చేయాలి : మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనం ఉండేలా స్యాచురేషన్ మోడ్‌లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాన్ని చేపడుతున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం 5,118 గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేవని, ఆయా గ్రామ పంచాయతీలకు భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం రూ. 1,000 కోట్ల నిధులను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇప్పటికే 3,269 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు 70 శాతం మేర పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా ఈ ఏడాదిలో పూర్తి చేసేలా లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. "ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్యాచురేషన్ మోడ్‌లో అన్ని గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మిస్తాం. ప్రతి

మిగతా 2లో..



# ప్రశాంతంగా నిమజ్జనం

- ఊపిరి పీల్చుకున్న పోలీసులు
- 48 గంటల శోభాయాత్ర సక్సెస్
- 28 వేల మంది పోలీస్ బందోబస్తు
- హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
హైదరాబాద్ మహా నగరంలో దాదాపు 48 గంటల పాటు అంగరంగ వైభవంగా సాగిన వినాయక నిమజ్జన శోభాయాత్ర అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. నగర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గణేశ్ ఉత్సవాల నిమజ్జన ప్రక్రియ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా పూర్తయింది.

మిగతా 2లో..




# టెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన టీజీటెట్-ఇన్‌సర్వీస్ టీచర్స్-2026 ఫలితాలు విడుదలయ్యాయి.

మిగతా 2లో..

# ఫెయిల్యూర్ సర్కార్

- విద్య వైద్యశీపై పట్టింపు లేని ప్రభుత్వం
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
ఆదిలాబాద్ లోని రిమ్స్ లో జరిగిన ఘటనపై బాధపడని వారుండరు. కేవలం ఈ ప్రభుత్వం పట్టిలేని తనం కారణంగానే పిల్లలు మాడిమసయ్యారు. వైద్యం, విద్య విషయంలో ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాన్ని సరిచేసుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ విషయంలో ప్రజలంతా కూడా బాధ్యత

మిగతా 2లో..



# అందరి కన్ను ఖైరతాబాద్‌పై

- ఖైరతాబాద్ చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
తెలంగాణ రాజకీయాలకు ఇప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గం కేంద్ర బిందువుగా మారింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వేటు పడడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఇది అధికార కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా మారింది.

మిగతా 2లో..



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




# ప్రశాంతంగా నిమజ్జనం

(మొదటి పేజీ తరువాయి)

నిమజ్జన ముగింపు సందర్భంగా శనివారం తెలంగాణ సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో, ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా మూడు నెలల ముందు నుంచే పకడ్బందీ కసరత్తు ప్రారంభించారని వివరించారు. ఈ ఏడాది ఖైరతాబాద్ బడా గణేష్‌ను పెద్ద సంఖ్యలో దాదాపు 30 లక్షల మంది, బాలాపూర్ గణేష్‌ను 15 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని వెల్లడించారు. ఈ మహాక్రతువు విజయవంతానికి సంపూర్ణంగా సహకరించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ ప్రజలతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి, ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఉత్సవాల నిర్వహణలో గత రెండు నెలలుగా అద్భుతంగా పనిచేసిన జీహెచ్ఎంసీ, హైడ్రా, ఆర్ అండ్ బీ, టీజీఎస్పీడీసీఎల్, వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

బాలాపూర్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు ఒకటే కమిషనరేట్ పరిధి కావడం, జోన్లు సైతం అనుసంధానమై ఉండటంతో శాఖల మధ్య సమన్వయం మెరుగై పర్యవేక్షణ ఎంతో సులువైందని చెప్పారు. బందోబస్తు కోసం హైదరాబాద్ సిటీ పోలీస్‌కు చెందిన 20,000 మంది సిబ్బందితో పాటు జిల్లాల నుంచి దాదాపు 8,000 మందికి పైగా అదనపు సిబ్బందిని, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, టీజీఎస్పీ విభాగాల బలగాలను వినియోగించామని, అదనపు బలగాలను సమకూర్చిన రాష్ట్ర డీజీపీకి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిక్షణం సమాచారాన్ని అందిస్తూ, పోలీస్ శాఖ సూచనలను ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో పాటు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ సమితులు సూచనలను పాటిస్తూ సకాలంలో నిమజ్జనం పూర్తి చేసేందుకు సహకరించాయన్నారు.

టీజీఐసీసీసీ మల్టీ ఏజెన్సీ వార్ రూమ్‌లో అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి సమస్యలను పరిష్కరించారని ప్రశంసించారు. అయితే, ఊరేగింపుల్లో పేపర్ షాట్స్ వాడటం వల్ల రోడ్లపై వ్యర్థాలు పేరుకుపోయి, వర్షం పడినప్పుడు ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం ఏర్పడుతోందని, వీటి వినియోగాన్ని నిషేధించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై అన్నదాన వ్యర్థాలను వదిలేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అశ్లీల నృత్యాలు చేయడం వంటి అంశాల్లో నిర్వాహకులు, ప్రజలు స్వయం క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందని, ఈ అనుభవాలతో రాబోయే 2027 గణేష్ ఉత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డీబ్రీఫింగ్ సమావేశం నిర్వహించి ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తామని వివరించారు.

ఈ ప్రెస్ మీట్ లో అడిషనల్ సీపీ (క్రైమ్స్ డ సిట్) ఎం.శ్రీనివాస్, అడిషనల్ సీపీ (లాఅండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి. జోయల్ డెవిస్, ఖైరతాబాద్ జోన్ డిసిపి కె. శిల్పావల్లి, సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షిత కె.మూర్తి, కాజల్ సింగ్, డిసిపి ట్రాఫిక్ అవినాష్ కుమార్, డిసిపి టాస్క్‌ఫోర్స్ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాగా, శుక్రవారం అర్ధరాత్రి, శనివారం తెల్లవారుజామున శోభాయాత్ర ప్రధాన మార్గాలైన ఎం.జె. మార్కెట్, బషీర్‌బాగ్, లిబర్టీ, ట్యాంక్‌బండ్ తదితర ప్రాంతాల్లో సీపీ సజ్జనార్ స్వయంగా ద్విచక్ర వాహనంపై కలియదిరిగారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం, అహోరాత్రులు విధుల్లో నిమగ్నమై అలసిపోయిన బందోబస్తు సిబ్బందిలో నూతనోత్సాహం నింపేలా వారితో కలిసి సీపీ సజ్జనర్ సరదాగా స్టెప్పులేసి సందడి చేశారు. పోలీస్ బాస్ తమతో కలిసి డ్యాన్స్ చేయడంతో సిబ్బంది ఉత్సాహంతో కేరింతలు కొట్టారు.

# ఫెయిల్యూర్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆదిలాబాద్ ఘటన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్న పరిస్థితిపై ఒక మిత్రుడు డేటా పంపించాడు. ఆ డేటా చూసిన తర్వాత రెండు రోజుల పాటు నిద్రపట్టలేదు. అత్యంత భయంకరమైన చేదు వాస్తవాలు అందులో ఉన్నాయి. 2020-21 లో 6 వేలు, 2022-23 లో 4,933, 2024-25 లో 3,853 మంది పసిపిల్లలు చనిపోయారు. ఏ జిల్లాలో చూసిన సరే దాదాపు 2 వందల వరకు పిల్లలు చనిపోయిన పరిస్థితి వుందని అన్నారు.

న్యూయార్క్, డల్లాస్ చేస్తామన్న హైదరాబాద్ లో గతేడాది 1046 మంది పిల్లలు చనిపోయారు. అత్యంత హృదయ విదాకరమైన సంఘటనలు ఈ నివేదికలో ఉన్నాయి . వైద్యానికి 10 శాతం బడ్జెట్ ఇస్తామని చెప్పి 5 శాతం మాత్రమే ఇస్తున్నారు. గతేడాది 13, 192 కోట్లు కేటాయిస్తే 9, 242 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ప్రభుత్వం 22 రూపాయలు ఖర్చు చేస్తే అందులో రూపాయి మాత్రమే వైద్యానికి ఇస్తున్నారు. కేటాయించిన బడ్జెట్ లోనే 3 వేల కోట్లు వాడలేదు. కానీ ఆ తర్వాత మళ్లీ 1900 కోట్లు కేటాయించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కాగ్ కడిగిపారేసింది. ఉన్న వాటిని ఖర్చు చేయకుండా మళ్లీ కేటాయింపులు ఎలా చేస్తారని ప్రశ్నించారు.

రాష్ట్రంలో 11 హెల్త్ స్కీమ్ లు ఉంటే 7 హెల్త్ స్కీమ్ లకు సున్నా బడ్జెట్ కేటాయించారు. ఆరోగ్యశ్రీకి సంబంధించి 5 వందల కోట్లు బకాయిలు అలాగే పెండింగ్ లో ఉన్నాయి. నిమ్స్ లో ముఖ్యమంత్రి చెబితే గానీ బెడ్ దొరికే పరిస్థితి లేదు. సర్జరీ కావాలంటే దాదాపు 7 నెలల సమయం వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. నీలోఫర్ హాస్పిటల్ లో 2 వందల శాతం బెడ్ ఆక్యుపెన్సీ ఉంటోంది. డాక్టర్లు, వైద్య సిబ్బంది శక్తికి మించి పనిచేస్తున్నారు. కలెక్టర్లు ఎందుకు ప్రభుత్వ హాస్పిటల్స్, హాస్టళ్లను విజిట్ చేయటం లేదని ప్రశ్నిస్తున్నా. చిన్న జిల్లాలే కదా? మీరు విజిట్ చేస్తే పరిస్థితి మారుతుంది కదా? ఈ ప్రభుత్వానికి పరిపాలన చేతకాకపోతే పక్కకు తప్పుకోండి. ఇంత మంది పిల్లలు చనిపోతే కనీసం మానవత్వం లేదా? ఆరోగ్యశ్రీకి 7 వందల కోట్లు కేటాయిస్తే 140 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. రిమ్స్ ఘటన జరగటంతో హెల్త్ మినిస్టర్ ఆదిలాబాద్ వెళ్లారు.. కానీ గత మూడేళ్లలో ఎప్పుడు ఆయన ఆదిలాబాద్ జిల్లా కే వెళ్లలేదని అన్నారు. రిమ్స్ హాస్పిటల్‌లో చాలా దారుణంగా పరిస్థితులు ఉన్నాయి. ప్రతి పక్షాలు, మంత్రులు వెళ్తున్న ఈ సమయంలో కూడా హాస్పిటల్‌లో పరిస్థితులు అలాగే ఉన్నాయి. పైగా వచ్చిన రోజు హెలికాప్టర్ లో ఇంధనం అయిపోందని గొడవపడ్డాడే తప్ప..ప్రజల కోసం కలెక్టర్ తో మాట్లాడలేదు. ఇక నుంచి మేము ప్రతి జిల్లాలో గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్తాం. ప్రాంతంలో ఉన్న ప్రతి హాస్పిటల్ కు వెళ్లి అక్కడ పరిస్థితులను ఫోటోలు తీసి ప్రశ్నించాలని ప్రజలను, యువతను కోరుతున్నా. ఈ ప్రభుత్వం తోలు తీసైనా సరే పరిస్థితులను మనమే బాగుచేసుకుందాం. ఆడపిల్లల ఆరోగ్యం కూడా క్షీణిస్తోంది. శానిటరీ ప్యాడ్స్ పడేసేందుకు కూడా జాగ లేని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో చాలా స్కూళ్లలో బాత్ రూమ్ లు కూడా లేని పరిస్థితి ఉంది. టీఆరఎస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లి స్కూళ్లలో చూడండి. బాత్ రూమ్‌లు లేని స్కూల్స్ ఉంటే మనమే చందా వేసుకొని కట్టిద్దాం. ఐటీడీఏలో 3 వందల కోట్లు ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం వాడుకోవటం లేదు. రేవంత్ రెడ్డిది చేతగానీ, ఫెయిల్యూర్ సర్కార్ . విద్య, వైద్యం ఫోకస్ చేస్తూ ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తున్నాం.నా ఫామ్ హౌస్ లో గజం భూమి కూడా కబ్జా ల్యాండ్ లేదు. ఎఫ్టీఎల్ లో కూడా లేదు. చట్టానికి లోబడే ప్రతి పైసా సంపాదించుకున్నాను. భవిష్యత్ లోనూ అలాగే ఉంటాను. అఫిడవిట్ లో ఉన్న దానికన్నా రూపాయి ఎక్కువ చూపించినా వారికే ఆ ఆస్తి ఇచ్చేస్తాను. ఈ ముఖ్య మంత్రి పరిపాలన చేతకాక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు.

# రెండు కుల ధృవపత్రాలతో సర్పంచ్ పదవి?

- సీపూర్ సర్పంచ్‌పై ఫిర్యాదు
- రెండు వారాల్లో తేల్చాలని నారాయణపేట కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం




**నారాయణపేట, అక్షిత బ్యూరో:**

నారాయణపేట జిల్లా నర్వ మండలం సీపూర్ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ పరస్పర విరుద్ధమైన రెండు కుల ధ్రువపత్రాలు కలిగి ఉన్నారన్న ఫిర్యాదుపై రెండు వారాల్లోగా చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. అదే గ్రామానికి చెందిన దాసరి ఆంజనేయులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ (డబ్ల్యూపి నెం 30406/2026)లో ఐ.ఏ. నం. 1/2026పై విచారణ జరిపిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ఈ నెల 15న ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలపై సాంఘిక సంక్షేమ శాఖ తరఫు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. పిటిషనర్ ఆరోపణల ప్రకారం, నర్వ తహసీల్దార్ 2022 మే 31న చంద్రశేఖర్‌కు "క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులాల వారు మరియు వారి సంతతి (బీసీ-సీ)" కేటగిరీ కింద కుల ధ్రువపత్రం జారీ చేశారు. అయితే 2025 జనవరి 21న అదే తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆయనకు "మాదిగ (ఎస్సీ)" కేటగిరీ కింద మరో ధ్రువపత్రం జారీ అయింది. మొదటి ధ్రువపత్రాన్ని దాచిపెట్టి రెండో ధ్రువపత్రం పొందారని, దాని ఆధారంగానే 2025 నవంబర్ 25 నోటిఫికేషన్ మేరకు జరిగిన ఎన్నికల్లో ఎస్సీకి రిజర్వ్ అయిన సీపూర్ సర్పంచ్ స్థానానికి పోటీ చేసి గెలుపొందారని పిటిషనర్ ఆరోపించారు.

ఎస్సీ ధ్రువపత్రాన్ని రద్దు చేసి, సర్పంచ్ పదవి నుంచి తొలగించాలని కోరుతూ ఆంజనేయులు ఈ ఏడాది ఏప్రిల్ 10న కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిం చారు. దానిపై ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వులనేపథ్యంలో, తెలంగాణ కుల ధ్రువపత్రాల జారీ నియంత్రణ చట్టం-1993లోని సెక్షన్ 5 కింద విచారణ చేపట్టి, రెండు వారాల గడువులో సకారణ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ఆయన బుధవారం కలెక్టర్‌కు మరో వినతిపత్రం అందజేశారు. కోర్టు ఉత్తర్వుల ధ్రువీకృత ప్రతి, రెండు కుల ధ్రువపత్రాల ప్రతులను దానికి జతచేశారు. విచారణకు అవసరమైన అన్ని ఆధారాలు సమర్పిస్తానని ఆయన తెలిపారు

# కాళేశ్వరానికి మోక్షం!

(మొదటి పేజీ తరువాయి)

పునాదుల స్థిరత్వాన్ని పెంచడం, పునాదుల కింద నీటి చొరబాటును అరికట్టడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని వివరించారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ(ఎన్‌డీఎస్ఏ)తోపాటు ఇతర నిపుణుల కమిటీలు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని పునరుద్ధరణ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు.

"బ్యారేజీల నిర్మాణ భద్రత, పునరుద్ధరణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. శాస్త్రీయ అధ్యయనాలు, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల ఆధారంగానే ప్రతి పని జరుగుతుంది" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపాదిత డిజైన్లను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ఎస్)లో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ నమూనాల ద్వారా పరీక్షిస్తున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లో వరద ప్రవాహం ఉన్నప్పుడు బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ తీరు ఎలా ఉంటుందో, ప్రతిపాదించిన చర్యలు ఎంత సమర్థంగా పనిచేస్తాయో ఈ పరీక్షల ద్వారా నిర్ధారిస్తారని చెప్పారు. ఖరారు చేసిన డిజైన్లను అక్టోబర్ 5న న్యూఢిల్లీలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందు ఉంచనున్నట్లు మంత్రి వెల్లడించారు. కమిటీ నిపుణులు వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సిఫార్సులు చేస్తారని తెలిపారు. సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

పునరుద్ధరణ పనులకు సంబంధించిన సమగ్ర వ్యయ అంచనాలను నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ సిద్ధం చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ అనుమతి కోసం అవసరమైన కాంట్రాక్టు విధానాన్ని కూడా ఖరారు చేస్తున్నట్లు తెలిపారు.

డిజైన్లకు అనుమతి లభించిన వెంటనే టెండర్లను పిలిచి, పనులను అప్పగించేలా మొత్తం ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు, స్వతంత్ర పరీక్షలు, స్పష్టమైన కాలపరిమితులు ఉండాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, సాంకేతికంగా పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే విధానాలతో మూడు బ్యారేజీలను పునరుద్ధరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. "పునరుద్ధరణ పనులు పూర్తయి, జాతీయ సాంకేతిక సంస్థల నుంచి అవసరమైన భద్రతా అనుమతులు వచ్చిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకొస్తాం" అని మంత్రి తేల్చిచెప్పారు. డిజైన్ల పరిశీలన నుంచి టెండర్లు, పనుల అమలు, తుది భద్రతా ధ్రువీకరణ వరకు ప్రతి దశను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్‌డీఎస్ఏ ఆదేశాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, ప్రతి దశను నిపుణుల పరిశీలనకు లోబడి నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ సమీక్షలో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమంతో సంబంధం ఉన్న ఇంజినీర్లు పాల్గొన్నారు.

# జెన్ జీ ఓటర్ల సునామి!

(మొదటి పేజీ తరువాయి)

(కేటగిరీకి చెందిన దాదాపు 2.73 కోట్ల మంది కొత్తగా ఓటర్ల జాబితాలో చేరినట్లు అధికారులు వెల్లడించారు. వార్షిక సమగ్ర సమీక్ష నిర్వహించకపోవడం వల్ల యువ ఓటర్ల నమోదు నిలిచిపోయిందంటూ వస్తున్న కథనాల నడుమ ఈ గణాంకాలు వెలువడ్డాయి. అయితే, ఈ ప్రచారానికి ఈసీ అధికారులు ఖండించారు. వార్షిక సమీక్షతో సంబంధం లేకుండా అర్హులైన పౌరులు నిరంతరం తమ పేర్లను నమోదు చేసుకునేందుకు 'సబ్ స్క్రిప్షన్ పద్ధతి/ కంటిన్యూ అప్‌డేట' అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఈ 2.73 కోట్లలో తొలిసారి ఓటు హక్కు పొందిన వారితో పాటు, ఇప్పటికే అర్హత ఉండి ఇటీవల జాబితాలో చేరిన లేదా వివరాలను అప్‌డేట్ చేసుకున్న 18-28 ఏళ్ల మధ్య యువకులు కూడా ఉన్నారని తెలిపారు. "ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, సెక్షన్ 14లో 2021లో చేసిన సవరణ ప్రకారం ఓటర్ల జాబితాలో పేరు లేనివారు లేదా జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతి పౌరుడూ ఎలాంటి సమీక్ష ప్రక్రియ కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండానే నిరంతర అప్‌డేట్ విధానం ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. స్పెషల్ సమరీ రివిజన్ , స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రెండూ సెక్షన్ 21(3) కింద చేపట్టే ఆప్షన్ ప్రక్రియలు మాత్రమే.

ఈ రెండింటినీ ఒకేసారి నిర్వహించాలనే చట్టబద్ధమైన నిబంధనేదీ లేదు" అని అధికారులు వివరించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 14(బీ)కి చేసిన సవరణ తర్వాత ఈ నాలుగు అర్హత తేదీలను అందుబాటులోకి తెచ్చారు. ఈ నాలుగు తేదీలలో ఏ రోజైనా 18 ఏళ్లు పూర్తి చేసుకునే పౌరులు ముందుగానే 'ఫారం 6' ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారుడికి అర్హత వయస్సు వచ్చే త్రైమాసికంలో ఆ దరఖాస్తును పరిశీలిస్తారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ తర్వాత కూడా నిరంతర అప్‌డేట్ ప్రక్రియ కొనసాగుతుందని, కాబట్టి తదుపరి సమీక్ష వరకు ఆగాల్సిన పనిలేదని ఎన్నికల సంఘం తెలిపింది. కొత్త ఓటరు నమోదు కోసం 'ఫారం 6'ను కేటాయించారు. బీహార్‌లోని ఎసఐఆర్ ప్రక్రియ తర్వాత నవంబర్ 2025లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అలాగే ఈ ఏడాది అసోం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలలో కూడా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేసి అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించారు. ఎసఐఆర్, ఎసఎసఆర్, నిరంతర అప్‌డేట్ అనేవి వేర్వేరు ప్రక్రియలని ఈసీ స్పష్టం చేసింది. ఎసఐఆర్ సమయంలోనూ 18-28 ఏళ్ల వయస్సు వారిలో 2.73 కోట్ల మంది కొత్తగా చేరడం యువ ఓటర్ల నమోదు ఆగిపోలేదనడానికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

# కురుమల అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఇదే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలు, మేకల బీమాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి పథకం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గొల్ల కురుమలకు అనేక వాగ్దానాలు చేసి వారిని అభివృద్ధి చేసిన సందర్భం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులవృత్తి దారులను ప్రోత్సహిస్తుందని, వారిని అన్ని రంగాల్లో ముందుంచేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. గొల్ల కురుమలు జీవాలను మేపేందుకు నెలల తరబడి వలస వెళ్తారని, ఈ సమయంలో వారికి అనేక ప్రమాదాలు వచ్చి ఉంటాయని తెలిపారు. గొర్రెలతో పాటు పెంపకం దారులకు తగిన బీమా కల్పించేలా చూస్తామని తెలిపారు. ఏడాదికి కేవలం 13 రూపాయలు చెల్లించి ఒక గొర్రె లేదా మేకకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. మిగతా సొమ్ము ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ప్రతి శనివారం హైదరాబాద్ కూ ఇతర రాష్ట్రాల నుండి వేలకొద్దీ గొర్రెలు మేకలు అమ్మకానికి వస్తాయని తెలిపారు. తెలంగాణలోనూ ఈ దిశగా పెంపకం దారులు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. గొర్రెల పెంపకం దారులపై ఉన్న రుణాల మాఫీకి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా అవినీతికి ఆస్కారం లేకుండా విజిలెన్స్ సహకారంతో గొర్రెల పెంపకం దారులకు మరిన్ని పథకాలు అమలు చేస్తామని అన్నారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, తర్వాత తరం మరింత అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, కులవృత్తి దారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 750 వరకు గొల్ల కురుమల సహకార సంఘాలు 3200 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం చేసుకోవడం అభినందనీయమని అన్నారు.

అనేకమంది సభ్యులు 55 సంవత్సరాలకు పింఛన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నారని తెలిపారు. కులవృత్తి దారులందరికి 55 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాల్సిందిగా ప్రతిపాదిస్తామని తెలిపారు. ఇందిరమ్మ బీమా పథకంలో భాగంగా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల బీమాకు కేబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గొర్రెల పెంపకానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సంఘాలకు కేటాయించాల్సిందిగా చర్యలు తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. ఎన్సిడిసి రుణాన్ని మాఫీ చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ముందు ప్రతిపాదన ఉంచుతామని తెలిపారు. అలాగే కరీంనగర్లో హోల్ సేల్ మాంసం విక్రయాల మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పంచాయతీకి పక్కా భవనం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీకి ఒక భవనం ఉండేలా చర్యలు తీసుకుంటాం" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సమీక్షించారు. సమీక్షకు స్పెషల్ సీఎస్ దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, అడిషనల్ కమిషనర్ రవీందర్, అదనపు కలెక్టర్లు, సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీఓలు, ఇంజినీరింగ్ చీఫ్‌లు, ఎస్ఈలు, ఈఈలు, ప్రాజెక్ట్ మానిటరింగ్ అధికారులు, జాయింట్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు, హ్యామ్ రహదారుల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

### 8000 గ్రామాల్లో మహిళా సంఘాల భవనాలు

గ్రామ పంచాయతీ భవనాలతో పాటు రాష్ట్రంలోని 8,000 గ్రామాల్లో మహిళా సంఘాల భవనాలను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.800 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఇప్పటికే నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి వస్తే మహిళలు తమ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి అన్నారు.

### హ్యామ్ విధానంలో దేశంలోనే తొలిసారిగా గ్రామీణ రహదారులు

తెలంగాణలో గ్రామీణ రహదారులను హ్యామ్ విధానంలో నిర్మిస్తున్నామని, దేశంలోనే తొలిసారిగా ఈ విధానాన్ని గ్రామీణ రహదారుల నిర్మాణానికి వినియోగిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. హ్యామ్ ప్రాజెక్టు కింద ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 3,861 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మిస్తున్నామని, ఇందుకోసం సుమారు రూ.3,382 కోట్లు ఖర్చు చేయనున్నామని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ ప్రాజెక్టు మొదటి విడతలో చేపడుతున్న రహదారుల్లో సుమారు 50 శాతం రహదారులు ఈ నాలుగు జిల్లాల్లోనే ఉన్నాయని, అందువల్ల అధికారులు, కాంట్రాక్టర్లు ప్రత్యేక శ్రద్ధతో పనులు చేపట్టాలని ఆదేశించారు. అక్టోబర్ నుంచి జూన్ వరకు నిర్మాణ పనులకు అనువైన సమయం కాబట్టి ఈ కాలాన్ని పూర్తిగా వినియోగించుకుని పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

హ్యామ్ రహదారుల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యతతో పాటు గడువులోగా పనులు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

### ఎల్‌నినో నేపథ్యంలో తాగునీటిపై ముందస్తు చర్యలు

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

ఈ నాలుగు జిల్లాల్లోని 19 రిజర్వాయర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని, సింగూరు మినహా మిగిలిన రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. సింగూరు రిజర్వాయర్‌లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేనందున అక్కడ ప్రత్యేక అధికారిని నియమించి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. సింగూరుకు నిజాంసాగర్ నుంచి నీటిని తరలించే చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.

## అందరి కన్ను
# ఖైరతాబాద్‌పై

(మొదటి పేజీ తరువాయి)

జీహెచ్ఎంసీ పరిధిలో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఇది సరికొత్త రాజకీయ అవకాశాన్ని ఇస్తోంది. 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే ఫిరాయింపుల చట్టం వల్ల ఆయన తన ఎమ్మెల్యే పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ నియోజక వర్గంలో జరగబోయే ఉపఎన్నిక కేవలం ఒక స్థానానికి పరిమితం కాలేదు. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో పార్టీ సంస్థాగత బలాన్ని పెంచుకోవడానికి, అలాగే బీఆర్ఎస్ బలమైన పునాదులను దెబ్బతీయడానికి కాంగ్రెస్‌కు ఇది పెద్ద అవకాశంగా చెప్పవచ్చు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో దానం నాగేందర్ మరోసారి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఒకవేళ ఆయన గెలిస్తే, కేబినెట్ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇది కాంగ్రెస్ పార్టీకి రెండు ప్రయోజనాలను కల్పించే అవకాశం ఉంది. ఒకటి.. హైదరాబాద్ నగరానికి రాష్ట్ర మంత్రివర్గంలో బలమైన ప్రాతినిధ్యం లభిస్తుంది. రెండు.. మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించినట్లవుతుంది. ప్రస్తుతం కేబినెట్లో ఈ సామాజిక వర్గానికి మంత్రి పదవి లేదు. కొండా సురేఖ తొలగింపు తర్వాత తలెత్తిన రాజకీయ శూన్యతను పూడ్చడానికి ఈ పరిణామం ఉపయోగపడవచ్చు. మరోవైపు ఈ ఉపఎన్నిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి పెద్ద పరీక్షగా నిలవనుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నగరంలో ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు. ఆ తర్వాత జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్,, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. అయినా.. హైదరాబాద్ రాజకీయాలపై పట్టు సాధించాల్సిన అవసరం సీఎం రేవంత్ రెడ్డికి ఉంది. మరోవైపు.. గతంలో బీఆర్ఎస్‌తో ఎన్నికల అవగాహన కలిగి ఉన్న మజ్లిస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు అంశాల్లో సమర్థిస్తోంది. ఈ మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య.. ఖైరతాబాద్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎలాంటి వ్యూహాలు రచిస్తుంది.. అనేది వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ.. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలకడం ఖాయం.

# టెట్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీటెట్ ఛైర్‌పర్సన్ శనివారం ఫలితాలను విడుదల చేశారు. జులై 21న విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించారు. మూడు విడతల్లో ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. మొత్తం 24,986 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 22,477 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 15,749 మంది అర్హత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా 70.07 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పేపర్-1లో 4,942 మంది పరీక్షకు హాజరుకాగా.. 3,398 మంది (68.76%) అర్హత సాధించారు. పేపర్-2 గణితం, సైన్స్ విభాగంలో 9,131 మంది పరీక్ష రాశారు. వీరిలో 6,720 మంది (73.60%) ఉత్తీర్ణులయ్యారు. పేపర్-2 సోషల్ స్టడీస్‌లో 8,404 మంది పరీక్షకు హాజరుకాగా.. 5,631 మంది (67.00%) అర్హత సాధించారు.

అభ్యర్థులు తమ ఫలితాలతో పాటు మార్కుల వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సమీపంలోని మీ-సేవ కేంద్రాల్లోనూ మార్కుల వివరాలను పొందవచ్చని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# భారత్ గర్వించదగ్గ జాతిరత్నం!

(మొదటి పేజీ తరువాయి)

విధానాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, భూసేకరణ, పునరావాస చట్టం 2013 తీసుకొచ్చిన ఘనత సోనియా, మన్మోహన్ సింగ్ ఘనత అని తెలిపారు. భూమి కలిగిన వారితో పాటు భూమిలేని పేదలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని పునరావాస చట్టం ద్వారా హక్కు కల్పించడం గొప్ప విషయమన్నారు. పేదల కోసం ఆయన చేసిన ఆలోచనలు, తీసుకువచ్చిన సంస్కరణలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ముఖ్యమంత్రి అన్నారు.



ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, మాజీ ఆర్థిక సలహాదారు మోహన్ గురుస్వామి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY





## క్రీడల్లో పాల్గొనడమే గొప్ప విజయం : సిపి శ్వేత

**వరంగల్, అక్షిత ప్రతినిధి:** అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత,హనుమకొండలో జరుగుతున్న 12వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, జే ఎన్,ఎస్ స్టేడియం క్రీడాకారులకు ఒక వరమని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల్లో విజయం సాధించడం కంటే పాల్గొనడమే గొప్ప విజయం అని సూచించారు.

## లక్కారం 8వ వార్డులో సీసీ కెమెరాలు ప్రారంభించిన చైర్పర్సన్

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపల్ లక్కారం గ్రామ 08 వ వార్డులో రానున్న బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామ కచ్చిరు దగ్గర గ్రౌండ్ ను సిమెంట్ తో నింపే కార్యక్రమ ఏర్పాటుకు, 8వ వార్డు పరిధిలో సీసీ కెమెరాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్



మొగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య లు ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించి వారు మాట్లాడుతూ.. వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్ర సేన రెడ్డి , యాదాద్రి జిల్లా ఫిషరిష్ చైర్మన్ పాశం సంజయ్ బాబు ,చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్ ,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బద్రి గాలయ్య, మాజీ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్,చింతల సాయిలు,మాజీ సర్పంచ్ కానుగు బాలరాజు, సీసీ కెమెరాల దాత పాశం కృష్ణయ్య, నాయకులు కడుపు వెంకటేష్ మహాజన్,లందగిరి భీమయ్య, వార్డ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్, కార్యదర్శి బద్రి బాలరాజు, మాజీ వార్డు సభ్యులు గుండెబోయిన నర్సింహా,గోపనబోయిన నర్సింహ,ఆకుల యాదిరెడ్డి, పాలెం సుమన్ గౌడ్ కడుపు నర్సింహా, బద్రి బాలకృష్ణ, గుండె బోయిన ఐలయ్య,షేక్ సయ్యద్, షేక్ షరీఫ్,మహిళా సంగం అధ్యక్షురాలు గుండెబోయిన కళమ్మ, దంతిక మణెమ్మ, సురకంటి యాదమ్మ, బాలాగోని లక్ష్మి, కొయ్యడ భాగ్యమ్మ, గోపనబోయిన పద్మ,ఆకుల పుష్ప,ఆకుల అనిలా తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనకు బిలోలి పంచాయతీ కార్యాచరణ...

### ఇంటింటికీ తడి, పొడి చెత్త తొట్టెల పంపిణీ...

**లోకేశ్వరం, సెప్టెంబర్ 26 (అక్షిత న్యూస్):** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రిస్తూ పరిశుభ్రతకు బిలోలి గ్రామ పంచాయతీ పెద్దపీట వేస్తోంది. 'ప్లాస్టిక్ వద్దు.. పరిశుభ్రత ముద్దు' నినాదంతో శనివారం గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలు, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల పర్యావరణ కాలుష్యం



తీవ్రతరమవుతోందని ఎంపీవో సోలామాన్ రాజ్,పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. పరిశుభ్రతను కాపాడటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు ఇంటింటికీ డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశారు. చెత్తను రోడ్లపై వేయకుండా తొట్టెల్లోనే సేకరించి పంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని సూచించారు.గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ టీ. నివేదిత రాజశేఖర్‌రావు, పంచాయతీ కార్యదర్శి బి. ప్రత్యూష, ఉపసర్పంచ్ కడారి రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు..

## కనకాపూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

### ఆత్మగౌరవం కోసం ఆమె పోరాటం స్ఫూర్తిదాయకం...

### ఘన నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు...

**లోకేశ్వరం, సెప్టెంబర్ 26 అక్షిత న్యూస్:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి,విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక



న్యాయం,ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటాన్ని స్మరించు కున్నారు. ఆమె ధైర్యసాహసాలు,పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరిపే శ్యాంసుందర్,మాజీ ఎంపీపీ సాగర్,మాజీ వైస్ ఎంపీపీ సాయన్న,మాజీ సర్పంచ్ దిగంబర్,రజక సంఘం సభ్యులు ఓరగంటి బాబు, చాకలి సాయన్నతో పాటు నాయకులు,కార్యకర్తలు, కుల పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు..

### తిరుమలగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఘనంగా చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**
తిరుమలగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలను ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పెత్తందారి దేశ్ముఖ్ దొరల అణిచివేతలను ఎదిరించి దున్నే వాడికి భూమి అనే నినాదంతో గర్జించి సాయుధ రైతాంగ పోరా టంలో తనదైన శైలిలో ఉద్యమించి పేద బడుగు బలహీన వర్గాల తరఫున పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.

వారి పోరాట ప్రతిమతో వారి తిరుగుబాటుతో దొరలను తరిమికొట్టి పేదలను వెట్టి చాకిరి నుండి విముక్తి చేసిన గొప్ప ఉద్యమ బిడ్డ అని అన్నారు.

ఆనాడు దొరల చేతులలో వేల లక్షల ఎకరాలు భూములు వారి ఆధీనంలో ఉంచుకొని పేదల చేత వెట్టి చాకిరి చేపించి ప్రజలకు పట్టెడు అన్నం దొరకక ఆకలి చావులు చస్తు ఎంతోమంది అసువులు బాసారు ఇలాంటి పరిస్థితులను చూసి చలించిపోయిన చాకలి



ఐలమ్మ వారు కౌలు రైతులకు భూమిలేని నిరుపేదలకు వెట్టి చాకిరితో పీడిస్తున్న అధిక శిస్తు వసూలు చేస్తున్న దొరల గుండెల్లో దడలు పుట్టించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.

నేడు మారుతున్న కాలంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుం డాలని పేద బలహీన వర్గాల పైన సమాజంలో జరుగుతున్న అవినీతి అన్యాయాల పై వీరనారి చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకొని సమాజానికి మేలు చేసే పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ నాయక్, జిల్లా సెక్రెటరీ దుంపల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ జేరిపోతుల శోభారాణి, వార్డు కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, వార్డు ఇన్చార్జిలు మూల రాజు రెడ్డి , కడెం మల్లయ్య, కందుకూరి లక్ష్మయ్య, ముద్రబోయిన ఉప్పలయ్య, పత్తేపురం సుధాకర్, మున్సిపాలిటీ నాయకులు మాజీ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ నాయక్, వీరు నాయక్ , పి ఎ సి యస్ డైరెక్టర్ కిష్ట నాయక్, గ్రామ సర్పంచులు రామోజీ నాయక్, చిరంజీవి నాయక్, బిచ్చు నాయక్, బానోత్ రోజా లక్ష్మణ్ నాయక్ , సుజాత రాజశేఖర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు దాచేపల్లి శ్రీను, నాయిని కృష్ణ, భీమా నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పేరాల నరేష్, సంత్ సేవాలాల్ మండల కమిటీ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ఉడుగు రోహిత్,భూక్య పరదేశ్ ,రాకేష్ , సాయి, సురేందర్, దేవా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు?.

## సోమిడిలో వరుసగా వ్యవసాయ మోటర్లు, వైర్ల చోరీ పాల్పడుతున్న గుర్తుతెలియని వ్యక్తులు

### ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

### తీవ్ర అవేదనలో వ్యవసాయ రైతులు

### రైతులకు న్యాయం చేయాలని బిజెపి జిల్లా నాయకుడు రాజ్ కుమార్ యాదవ్ డిమాండ్

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట్ మండలం సోమిడి గ్రామంలో శనివారం రాత్రి రైతుల వ్యవసాయ బావులకు సంబంధించిన మోటర్లు, విద్యుత్ వైర్లు తదితర ఉపకరణాల గుర్తు తెలియని దుండగులు చోరీ చెయ్యడం జరిగింది.

బాధిత రైతుల వ్యవసాయ బావులను పరిశీలించి చోరీ జరిగిన తీరును నష్ట తీవ్రతను రైతుల నుండి తెలుసుకున్న బిజెపి జిల్లా నాయకుడు కాయిత రాజ్ కుమార్.

ఈ సందర్భంగా కాయిత రాజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో మూడు నెలల కాలంలో ఆరుసార్లు దొంగలు ఎత్తుకెళ్లారు పోలీసు అధికారులు అధికారులకు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది తక్షణమే విచారణ చేసి దొంగలను పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలి

గతంలో ఒక రైతుకు చెందిన ట్రాక్టర్ టైరులు చోరీ సంఘటను పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ దొంగలను గుర్తించేందుకు సిబ్బంది సరైన ఎంక్వయిరీ చేయలేక బాధిత రైతుకు న్యాయం చెయ్యలేదని గుర్తు చేశారు. దొంగతనాలతో ఆర్థికంగా





నష్టపోతున్నారని, పోలీసులు ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి దొంగలను పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసి బాధిత రైతులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.పోలీస్ యంత్రాశీగం రాత్రి సమయంలో సోమిడి శివారు ప్రాంతం లో పెట్రోలింగ్ చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు .

## రైతుల సంక్షేమానికి,అభివృద్ధికే సంఘం నిరంతర కృషి

### చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్ అన్నారు. శనివారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు రైతు వేదిక వద్ద

ఒకటవ వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్, వైస్ చైర్మన్ పర్నే శివారెడ్డి, డైరెక్టర్ సురుకంటి లక్ష్మమ్మ యాదిరెడ్డి ని శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం వారి ఆర్థిక పురోగతి కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రైతుల సంక్షేమం, అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించడమే తమ సంఘం ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

చౌటుప్పల్ మండలంలోని గ్రామాలను పిలాయిపపల్లి కాలువతో సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తా అన్నారు. పిల్లాయిపల్లి కాలువకు మరమ్మత్తులు చేయించి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలిపారు. పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టి భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ కోసనం రాకేష్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, బండమీది మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊదరి నరసింహ, దోనకొండ కృష్ణ, నల్ల గణేష్ యాదవ్, ఉడత నరసింహ, బోరెం శేఖర్ రెడ్డి, మారుపాకల స్వామి, మట్టపల్లి శ్రీశైలం,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీలో ఘనంగా నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. బడుగు,



బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన వీరోచిత పోరాటాలు, త్యాగాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ గ్రంధాలయ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి మార్కెట్ కమటి చైర్మన్ బేక్కరి అనిత మధుసూదన్ రెడ్డి ,పలు డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్, ఎస్.టి.ఐ నివారణపై అవగాహన సదస్సు

**అక్షిత ప్రతినిధి రామన్నపేట:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ కంట్రోల్ యూనిట్ యాదాద్రి భువనగిరి సహకారంతో ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ మరియు ఎస్.టి.ఐ సమాచార ప్రచార కార్యక్రమంపై శనివారం అవగా హన సదస్సు నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1 మరియు యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జె. చిన్నబాబు మరియు డాక్టర్ జి. సునీతల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రహత్ ఖానమ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాహత్ ఖానమ్ మాట్లాడుతూ, యువత ఎయిడ్స్ పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో దీనిపై ఉన్న అపోహలను తొలగించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎన్.ఎస్.ఎస్ పి.వోలు డాక్టర్ జె. చిన్నబాబు మరియు డాక్టర్ జి. సునీత మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ఎన్.ఎస్.ఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న ముఖ్య అధికారులు మరియు



ఆరోగ్య నిపుణులు:మేకల, డిప్యూటీ డైరెక్టర్, స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంపతయ్య, డిస్ట్రిక్ట్ సూపర్‌వైజర్ సైదులు, ఐసిటిసి కౌన్సెలర్ నరసింహాచారి, డిస్ట్రిక్ట్ మేనేజర్ బాల జ్యోతి, జోన్-1 సూపర్‌వైజర్ ముకుంద, క్లస్టర్ లింక్ వర్కర్ వ్యాధి నివారణ మార్గాలు, ప్రారంభ దశలోనే గుర్తించడం, ఉచిత వైద్య సేవలు మరియు వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్ పథకం గురించి అధికారులు విద్యార్థులకు సవివరంగా వివరించారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొని ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## వినాయకుని దగ్గర అన్నదానం

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలోని హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని మండపం దగ్గర కమిటీ సభ్యులు దారమోని మానస మహేష్ ముదిరాజ్ లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని దర్శించుకునే




భక్తులకు అన్నదానం చేశారు. వినాయకుని మండపం దగ్గర భక్తులు భజనలు, కోలాటలు, బతుకమ్మ అట పాటలతో అలరించారు. భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజ కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. అనంతరం దారమోని మహేష్ ముదిరాజ్ సోదరుని కుటుంబ సభ్యులు బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

### వెల్మకన్నె గ్రామంలో ఘనంగా 131వ జయంతి వేడుకలు

**నర్సాపూర్,అక్షిత ప్రతినిధి:**
కౌడిపల్లి మండలం వెల్మకన్నె గ్రామంలో రజాక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు ఆమె చేసిన పోరాటాన్ని, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడిన గొప్ప మహిళా యోధురాలని పేర్కొన్నారు.

అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయ కమన్నారు. మహిళలు సామాజిక న్యాయం కోసం ముందుకు రావాలనే సందేశాన్ని చాకలి ఐలమ్మ జీవితం అందిస్తుందని తెలిపారు. ఆమె ఆశయాలను, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ చరిత్రను, ఆమె పోరాట స్ఫూర్తిని నేటి యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో చింతల నవీన్ వైస్ ఎంపీపీ నవీన్ గుప్త, మెదక్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాజేందర్, మాజీ సర్పంచ్ జాజాల ప్రకాష్, కాయిత లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ధీరత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీక చిట్యాల ఐలమ్మ

### చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా

### నివాళులు అర్పించిన అధికారులు ప్రజాప్రతినిధులు

**వరంగల్, అక్షిత బ్యూరో:** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా న్యూ శాయంపేట తన విగ్రహం వద్ద నివాళులర్పించిన వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద చాహత్ వాజ్పేయి, ఎమ్మెల్యేలు నాయిని



రాజేందర్ రెడ్డి కేఆర్ నాగరాజు రేవూరి ప్రకాశ్ రెడ్డి వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో బీసీ సంక్షేమ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.



సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ రాష్ట్ర నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్యగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కారదర్శి మునుకుంట్ల సత్యనారయణగౌడ్,కో ఆప్షన్ మెంబర్ గంగ రాములు, ఉడుగు రమేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఆదిమూలం శంకర్, టిఆర్ఎస్ పార్టీ నారాయణపూర్ మండల అధ్యక్షుడు నరి నరసింహ,బీసీ ఐటీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ సూర్య అన్న బోయిన,మలిగే నర్సింహ, వీరమళ్ళ యాదయ్య, బాతరాజు యాదయ్య, మలిగే బాలరాజ్, లింగస్వామి, రమేష్ , రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.

## 28న కరీంనగర్‌లో 'శాతవాహన గ్రామీణ సంత' వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** పర్యావరణ పరిరక్షణ, వ్యాధుల నివారణ, ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ఈనెల 28న కరీంనగర్లో గ్రామ భారతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "శాతవాహన గ్రామీణ సంత" వాల్ పోస్టర్‌ను శనివారం



మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆవిష్కరించారు.విష రహిత ఆహార ఉత్పత్తిదారులు, చేతివృత్తుల వారు, వినియోగదారులకు పరస్పర తోడ్పాటును అందించే ఏకైక లక్ష్యంతో ఈ సంతను నిర్వహిస్తున్నట్లు గ్రామ భారతి బాధ్యులు తెలిపారు. సెప్టెంబర్ 28 సోమవారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్లో ఈ సంత జరుగుతుందని తెలిపారు.

మొత్తం 60 స్టాల్స్‌తో, అంచనాగా 1200 మంది వినియోగదారుల భాగస్వామ్యంతో ఈ సంత జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. వెంకటేశ్వర్లు, ఎ.ఇ. సతీష్‌తో పాటు శాతవాహన గ్రామీణ సంత రాష్ట్ర, జిల్లా కార్యకర్తలు జిన్నా సత్యనారాయణ రెడ్డి, రఘురాం రెడ్డి, నాల్యా మడుగుల శంకరయ్య, గాలిపెల్లి నాగేశ్వరరావు, కూర్మాచలం మునీందర్, గొల్లె తిరుపతి, క్యాస మధు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## డీజేలకు దూరం.. ఎడ్ల బండ్లపై గణేశుని నిమజ్జనం...

### శివాజీ కాలనీలో ఆదర్శ వేడుకలు...

**లోకేశ్వరం,సెప్టెంబర్ 26అక్షిత న్యూస్:** కాలం మారుతున్న కొద్దీ పండుగలు, వేడుకల్లో హంగు ఆర్భాటాలు పెరిగిపోతున్న ఈ రోజుల్లో.. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలోని శివాజీ కాలనీ వాసులు మాత్రం అచ్చమైన పాతకాలపు సంప్రదాయాలను గుర్తుచేస్తూ ఆదర్శంగా నిలిచారు. వినాయక నిమజ్జన వేడుకలను ఎలాంటి డీజేల హోరు, కృత్రిమ ఆర్భాటాలు లేకుండా అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.



కాలనీలోని గణపతి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై ఉంచి వైభవంగా ఊరేగింపు చేపట్టారు. ఆధునిక ధ్వని కాలుష్యానికి పూర్తిగా దూరంగా, ఎడ్ల గంటల చప్పుళ్లు మరియు భక్తుల జయధ్వనుల మధ్య గణనాథుడిని సాగనంపారు. కాలనీ యువకులు, మహిళలు, పెద్దలు సహా ప్రతి ఒక్కరూ ఈ ఊరేగింపులో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

మారిన కాలానికి అనుగుణంగా పండుగలను ప్రశాంతంగా, సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవచ్చని నిరూపించిన శివాజీ కాలనీ వాసుల స్ఫూర్తిని,గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి

### ఘనంగా నివాళులర్పించిన హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతిఎ సందర్భంగా న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సమాజంలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలపై జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తూ, భయపడకుండా పోరాటం చేసిన ఆమె ధైర్యం, తెగువ నేటి తరానికి కూడా స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, వివిధ రజక సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## రూ.2.05 లక్షలకు లడ్డూను దక్కించుకున్న సాయి

### - టిఆర్ఎస్ నేత సాయికుమార్ రెడ్డి

**పటాన్‌చేరు, అక్షిత ప్రతినిధి:**

పటాన్ చెరు పట్టణ కేంద్రంలో శ్రీనగర్ కాలనీ వినాయక మండపం వద్ద నిర్వహించిన వేలంపాటలో టిఆర్ఎస్ నేత, కల్వకుంట్ల కవిత అభిమాని వై.సాయి కుమార్ రెడ్డి రూ. 2.5 లక్షలకు లడ్డూను డివిజన్ కేంద్రంలో శుక్రవారం రాత్రి జై గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంలో వై.సాయి కుమార్ రెడ్డి దక్కించుకోవడంతో పాటు గత నాలుగు సంవత్సరాలు సైతం వరుసగా లడ్డును దక్కించుకున్నాడు. 2023లో ఒక లక్ష పది వేలు, 2024లో తొంబై ఐదు వేలు, 2025లో ఒక లక్ష ఇరవై మూడు వేల రూపాయలకు దక్కించుకొని హ్యాట్రిక్ సాధించడం విశేషం.దాంతో పాటు శుక్రవారం జరిగిన వేలం పాటలో రెండు లక్షల ఐదు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలకు లడ్డూను దక్కించుకొని, తన రికార్డును తానే బద్దలు కొట్టడం విశేషం. ఈ సందర్భంగా సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గణపయ్యపై ఉన్న భక్తి, నమ్మకంతోనే ప్రతి ఏడాది వేలంలో పాల్గొంటున్నానని తెలిపారు. గణపయ్య ఆశీస్సులతో



పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులతో నగరానికి మహర్దశ

### అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు పూర్తయిన తర్వాతే కొత్త రోడ్ల నిర్మాణ పనులను



చేపడతామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు.

శనివారం 59వ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ కాలనీలో రూ. 1.05 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో వరంగల్ నగరానికి సమగ్ర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకొస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ తుది దశలో ఉందన్నారు.

ప్రస్తుతం రోడ్లు నిర్మించి, కొద్ది నెలలకే డ్రైనేజీ పైప్‌లైన్ల కోసం వాటిని తిరిగి తవ్వాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. నగరంలో ఉన్న పాత పైప్‌లైన్ల స్థానంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త పైప్‌లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాక అన్ని రోడ్లను ఒకేసారి నాణ్యతతో అభివృద్ధి చేద్దాం. వేసిన రోడ్లనే మళ్లీ తవ్వాల్సిన పరిస్థితి రాకుండా ప్రజలు కొంతకాలం ఓపిక పట్టాలి. నగర భవిష్యత్ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలి అని ఎమ్మెల్యే నాయిని కోరారు.

## వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

### అధికార పార్టీ సర్పంచులకు ఒక న్యాయం.. ప్రతిపక్ష సర్పంచులకు మరో న్యాయమా

### సమస్యలు పరిష్కరించాలంటూ నేలపై కూర్చొని బీఆర్ఎస్ సర్పంచుల నిరసన

**గుడిపల్లి, అక్షిత ప్రతినిధి:** గుడిపల్లి మండలంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. మండల ప్రత్యేక అధికారి రామావత్ దస్రు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు గుడిపల్లి సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, చిలకమర్రి సర్పంచ్ దూదిపాల అశ్విని రాజేందర్‌రెడ్డి నేలపై కూర్చొని అధికారులకు దండం పెడుతూ నిరసన వ్యక్తం చేశారు.

ప్రతిపక్ష పార్టీకి చెందిన సర్పంచులమనే కారణంతో తమ గ్రామాల్లో సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. గత రెండు సమావేశాల్లోనూ ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినా సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

ముఖ్యంగా విద్యుత్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను పలుమార్లు తెలియజేసినా స్పందన లేదని, తమ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అయితే సర్పంచులు నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలోనే అధికారులు సమావేశాన్ని ప్రారం





భించడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా సర్పంచ్ అయిన దూదిపాల అశ్విని రాజేందర్‌రెడ్డి నేలపై కూర్చొని ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని సర్పంచులు పేర్కొన్నారు.

ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని బీఆర్ఎస్ సర్పంచులు కోరారు.



## తెలంగాణ తెగువకు నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ

### గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి

### ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన నిప్పుకణికకు ఘన నివాళులు

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను నీర్నెముల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని స్మరించుకోవడంతో పాటు, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపిటిసి రాం శివకుమార్, నెమనంది యాదయ్య, నెమనంది లింగయ్య, నెమనంది అశోక్, నెమనంది పురుషోత్తం, బిక్షం,నోముల రాములు గ్రామ ప్రజలు, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం తెలంగాణ సాయుధ పోరాట యోధోమణి "వీరనారి చాకలి ఐలమ్మ" జయంతిని మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్ ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.

చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ లు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమ భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు "వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు" అంటూ నినాదాలు చేశారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్లు చింతల ఉమామహేశ్వరి సాయిలు, బుడ్డ సురేష్, మహమ్మద్ హన్ను భాయ్, కో-ఆప్షన్ మెంబర్ బాబా షరీఫ్, నాయకులు దేప రాజు, ఉడుగు రమేష్, బత్తుల దాసు,మున్సిపల్ అధికారులు మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఓ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ దీప, జూనియర్ అకౌంటెంట్ మహేష్, శ్రీనాథ్, వినీల, ప్రవళిక, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండల పరిధిలోని ధర్మాజీగూడెం, ఎల్లంబావి, లక్కారం గ్రామాలలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లో శనివారం దివిస్ పరిశ్రమ సహకారంతో డాక్టర్ జయంత్ కుమార్,డాక్టర్ నరేష్ లచే విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన




విద్యార్థులకు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎనిమిదవ వార్డులో కౌన్సిలర్ బద్రి గాలయ్య చేతులమీదుగా ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం 98,726 రూపాయల విలువ గల 3664 రాత పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు జువ్వి నరసింహ, పి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్లు శారద, వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ కొయ్యాడా సైదులు గౌడ్, పాఠశాల చైర్మన్ కలమ్మ, ప్రధానోపాధ్యాయులు జి సునీత,ఏ చిలకమ్మా, కే విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది,గ్రామ సిబ్బంది, దివిస్ ప్రతినిధులు బి గోపి, జీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చదువే ఆయుధంగా.. వైద్య సీటుతో భవాని సత్తా

### విద్యా కుసుమాలే విద్యాపర్తికి మూలస్తంభాలు

### అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

విద్యాపర్తిగా పేరుగాంచిన వనపర్తి జిల్లాకు పేరు తెచ్చేలా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీలోని ఐదో వార్డు కౌన్సిలర్ ముంత మంజుల రామకృష్ణ కుమార్తె ఎం. భవాని ఎంబీబీఎస్ సీటు సాధించిన



సందర్భంగా డాక్టర్ సతీష్ యాదవ్ ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను కొనలేమని, కష్టమనకుండా ఇష్టపడి చదివితేనే ఉన్నత ఫలితాలు సాధ్యమవుతాయన్నారు.

సోషల్ మీడియా ఉచ్చులో పడి విద్యకు దూరమవుతున్న విద్యార్థులు భవాని వంటి ప్రతిభావంతులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సినిమాలు, సెల్‌ఫోన్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని కోరారు. భవానిని సన్మానించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంజుల రామక్రిష్ణ, మాజీ ఎంపీటీసీ సత్యం యాదవ్, ఆశన్న, తిరుపతయ్య, ఖాజా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్‌ఫుడ్ మొబైల్ బండ్ల వితరణ

### జూపల్లి భాస్కర్ రావు ఆర్థిక సహకారంతో

### వేపూరు సర్పంచ్ పెరుమాళ్ళ నాగరాజు

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండల్ వేపూర్ గ్రామంలో వెల్దండ మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు ఆర్థిక సహకారంతో లస్కర్ ఖాజాజికి మరియు యాదగిరి మాధవి గార్ల కు ఒక్కొక్కరికి సుమారు యాభై వెయ్యిల రూపాయల విలువైన ఫాస్ట్ ఫుడ్ మొబైల్ బండ్లను కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ కృషితో గ్రామానికి సర్పంచ్ పెరుమాళ్ళ నాగరాజు మరియు గ్రామ ప్రజలు హన్మంతరావు, తిరుపతిరావు రాంచంద్రయ్య ఆ నారయ్య సమక్షంలో అందించడం జరిగింది.





## ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:
తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య గడీల అహంకారాన్ని ఎదిరించి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి నిరంతర ఆదర్శమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం గళమెత్తి నిజాం నిరంకుశ పాలనపై దండెత్తిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. హక్కుల సాధనలో ఆమె ప్రదర్శించిన తెగువ, పోరాట పటిమ యువతకు ఎల్లప్పుడూ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, శ్రీనివాస్ యాదవ్, మైత్రి యాదయ్య, రమేష్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పసుల రాజు, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అనారోగ్యంతో కోలుకున్న సరీల్‌కు పరామర్శ

**ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు**

లోకేశ్వరం, సెప్టెంబర్ 26 అక్షిత న్యూస్:
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన దుడోల్ల సరీల్ అనారోగ్యంతో చికిత్స పొందారు. కోలుకుని ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కరిపే శ్యాంసుందర్ శనివారం ఆయనను పరామర్శించారు. సరీల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాగర్, మాజీ వైస్ ఎంపీపీ సాయన్న, తోట సంజు, మాజీ సర్పంచ్ దిగంబర్, బీఆర్ఎస్ నాయకులు అనిల్, దాసరి ప్రవీణ్, ఓంకార్, దేవేందర్, ఓరగంటి బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...



## ఎనబై వసంతాల వైభవోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మూగ శ్రీనివాస్**

ఇచ్చోడ,అక్షిత న్యూస్: ఎస్టియు ఎనభై వసంతాల వైభవోత్సవ రాష్ట్ర స్థాయి వేడుకలను ఈనెల 27వ ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని శుభం కన్వెన్షన్, నాగోల్‌లో నిర్వహిస్తున్నట్టు ఎస్టీ యు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ మూగ శ్రీనివాస్ తెలిపారు. గుడిహత్నూర్ మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉమ్రి (జీ) లో ఎస్టియు 80 వసంతాల వైభవోత్సవ గోడ ప్రతులను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు ఈ




సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన, సంక్షేమం కోసం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆవిర్భవించిందని,ఉపాధ్యాయుల ఆశలు, ఆశయాల కు ప్రతీకగా ఈ సంఘం నిలిచిందని అన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలకు ఎస్టీయూ తల్లి వంటిదని, స్వాతంత్ర్యానికి పూర్వమే సంఘం ఆవిర్భవించి ఎన్నో చారిత్రిక విజయాలతో మిగిలిన ఉపాధ్యాయ సంఘా లకు దిక్సూచిగా మారిందని, ఉపాధ్యాయుల హక్కు ల కోసం పోరాడి సాధించడంలో సంఘం ముందంజ లో వుందనీ పేర్కొన్నారు. డీ ఏ పెంపు, పెన్షన్ మంజూ రు అంశాలలో సంఘం పాత్ర ప్రముఖమైనదని చెప్పారు. ఈ వైభవోత్సవ వేడుకలను ఆదిలాబాద్ జిల్లా నుండి ఉపాధ్యాయులు అధిక మొత్తంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ధ్రువ వసంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆడే రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ భోజన్న , ఆర్ మోహన్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవలో మొక్క నాటిన కొడాలి గోవింద రావు

ఖమ్మం/అక్షిత బ్యూరో: నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా కోదాడ ఖమ్మం జాతీయ రహదారి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు పాల్గొని మొక్కను నాటారు. అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం తప్పనిసరిగా ఒక మొక్కను నాటాలన్నారు. ప్రతి ఇంట్లో చెట్లను పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవచ్చని ఆయన అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి వాతావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. ఎర్రయ్య రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు అనాసాగరం ఉప సర్పంచ్ షేక్ మదార్ నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు పల్లెబోయిన లక్ష్మీ నారాయణ వార్డు మెంబర్ కోడిరెక్క వినోద్ తదితరులు పాల్గొన్నారు.










# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రుల పిలుపు**

**సభా స్థలాన్ని పరిశీలించిన మంత్రులు తుమ్మల, పొన్నం, వాకిటి శ్రీహరి ప్రభుత్వ విప్ అది.**

రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో: ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సభ నిర్వహణ, జన సమీకరణ, ర్యాలీ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారిగా ముఖ్యమంత్రి హోదాలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు వస్తున్న నేపథ్యంలో సభను భారీ జనసమీకరణతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అరాచక పాలనకు ముగింపు పలికి తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సిరిసిల్ల సభను విజయవంతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు.

**సభాస్థలిని పరిశీలించిన మంత్రి తుమ్మల**

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత కరీంనగర్ జిల్లాకు చేరుకుని అక్కడ నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం సిరిసిల్లలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి సభా ఏర్పాట్లు, జన సమీకరణ, రాకపోకలు తదితర అంశాలపై నాయకులతో చర్చించారు.

**అంబేద్కర్ చౌక్ నుంచి పాదయాత్ర**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లకు చేరుకున్న అనంతరం అంబేద్కర్ చౌక్ నుంచి బహిరంగ సభా స్థలి వరకు పాదయాత్రగా వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ పాదయాత్రలో కోనరావుపేట, వేములవాడ అర్బన్, సిరిసిల్ల పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఇతర మండలాల నుంచి వచ్చే ప్రజలు మధ్యాహ్నం నాలుగు గంటలలోపు బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకునేలా నాయకులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలను పెద్ద సంఖ్యలో సభకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి పట్టణ అధ్యక్షులు సూర దేవరాజ్ పార్టీ నాయకులు, నియోజకవర్గాల ఇన్‌చార్జులు, మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరవాదిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రకటనలు మానుకోవాలి**

**- కొదుమూరి జగన్నాథం గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



ఖమ్మం/అక్షిత బ్యూరో:
తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణపై కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొదుమూరి జగన్నాథం గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి ఏనలేని కృషి చేశారు అమరవాది. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన అనంతరం సభ్యత్వాలను పెంచడం లీగల్‌గా ఎదురైన ఇబ్బందులను పరిష్కరించడం సంఘాన్ని పటిష్ఠం చేయడం వంటి అనేక అంశాల్లో అమరవాది లక్ష్మీ నారాయణ కృషి చేశారని తెలిపారు. ఆ సమయంలో ప్రభుత్వ సహకారంతో 5 ఎకరాల స్థలం సాధించడంలో కూడా విజయం సాధించారని పేర్కొన్నారు. సమాజ కార్యక్రమాల కోసం అమరవాది తన సొంత ఖర్చులతో సొంత నిధులతో తిరుగుతున్నారని ఎలాంటి అపచర్యలకు పాల్పడలేదని నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. దొంగ లేదా డూప్లికేట్ సభ్యత్వాల పేరుతో నిరాధార ఆరోపణలు చేస్తూ ఆర్యవైశ్య సమాజంలో అపోహలు సృష్టించడం సరికాదని జగన్నాథం గుప్తా అన్నారు. ఆర్యవైశ్య ఆత్మీయ భవనం తిరుమలలో తెలంగాణ భవనం చింతల్‌బస్తీలోని భవనం రినోవేషన్ వంటి సమాజ అభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతల సహకారాన్ని పదవులతో ముడిపెట్టడం తగదన్నారు. పదవులను ఎవరూ డబ్బులు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, సభ్యత్వాల సేకరణపై కూడా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దని సూచించారు. ముఖ్యంగా అమరవాది కార్యవర్గంలో గతంలో పనిచేసిన వారు ఇన్ని సంవత్సరాల పాటు ఎందుకు మౌనంగా ఉండి ఇప్పుడు మాత్రమే ఈ ఆరోపణలు చేస్తున్నారో సమాజానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

చింతల్‌బస్తీలోని భవనాన్ని తెలంగాణకు కేటాయించాలనే అంశంపై అమరవాది లక్ష్మీ నారాయణ పోరాటం చేశారని ఉప్పల్ భగాయత్‌లో స్థలం కేటాయింపునకు సంబంధించి అప్పటి ప్రభుత్వ హయాంలో జీవో జారీ అయిందని తెలిపారు. సమాజ అభివృద్ధికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు ముందుకు సాగుతున్న సమయంలో రాజకీయ విమర్శలు వ్యక్తిగత ఆరోపణలు చేయడం వల్ల సమాజానికే నష్టం జరుగుతుందని అన్నారు. కోర్టు ప్రక్రియకు అనుగుణంగా ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడినప్పుడు ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి లేదా ఇతర ప్రముఖులు హాజరైన సమాజ కార్యక్రమాలను కూడా రాజకీయ కోణంలో విమర్శించడం కంటే వాటి ద్వారా ఆర్యవైశ్య సమాజానికి కలిగే ప్రయోజనాలను చూడాలని సూచించారు.

ఆర్యవైశ్యులు ఎవరు ఏం చెప్పినా నమ్మే పరిస్థితిలో లేరని ప్రతి విషయాన్ని ఆలోచించి పరిశీలించి నిర్ణయం తీసుకునే సమాజం ఆర్యవైశ్య సమాజమని కొదుమూరి జగన్నాథం గుప్తా అన్నారు. 12 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమీ చేయలేదని చెప్పడం సబబు కాదని తెలంగాణ ఏర్పడిన తర్వాత సభ్యత్వాల విస్తరణ న్యాయపరమైన సమస్యల పరిష్కారం సంఘ పటిష్టతతో పాటు భవిష్యత్ నిర్మాణాలకు పునాది వేసే కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. తిరిగి అధికారంలోకి రావాలనుకునే వారు ఆరోపణలు వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి ఆర్యవైశ్యుల మనసులు గెలుచుకోవాలని సూచించారు. ఎన్నికలు మళ్లీ వస్తాయని అప్పుడు తమ పనితీరును ప్రజల ముందు ఉంచి మద్దతు కోరవచ్చని ఎవరిని ఎన్నుకోవాలో ఆర్యవైశ్య సమాజమే నిర్ణయిస్తుందని అన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే మా ప్రభుత్వంపై కుట్రలు

**-అక్రమ కట్టడాల కూల్చివేతలతో మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదు**

**-అట్రాసిటీ కేసు విచారణకు పోలీసులకు పూర్తిగా సహకరిస్తాం**

**-వినాయక ఉత్సవాల్లో ప్రజల పిలుపు మేరకే హాజరయ్యా.... డ్యాన్స్‌లో కత్తి ఘటనతో నాకు సంబంధం లేదు**

**-తప్పుడు ఆరోపణలతో మా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**సర్పంచ్ షేక్ సిద్దిక్ హెచ్చరిక**

ఖమ్మం/అక్షిత బ్యూరో: తమ ప్రజాపాలన ప్రభుత్వంలో అభివృద్ధిని చూసి ఓడవలేకనే కొందరు కుట్ర పన్నుతున్నారని ఆ కుట్రలో భాగంగానే కొందరు తమప్ప కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు పన్నాగం పన్నుతూ ఇబ్బందుల గురిచేయాలని చూస్తున్నారని పువ్వాడ ఉదయ నగర్ గ్రామ సర్పంచ్ షేక్ సిద్ధిక్ ఆరోపించారు.

ఖమ్మం పరిధిలోని పువ్వాడ ఉదయ్ నగర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేతల విషయంలో తనకు గానీ, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీకి గానీ తన అనుచరులకు గానీ ఎలాంటి సంబంధం లేదని సర్పంచ్ షేక్ సిద్దిక్ స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి తనపై వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. అట్రాసిటీకి సంబంధించిన అంశంలో పోలీసులు ఏ విచారణకు పిలిచినా తాను పూర్తిగా సహకరిస్తానని సిద్దిక్ తెలిపారు. చట్టంపై తనకు పూర్తి నమ్మకం ఉందని విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో ప్రజల పిలుపు మేరకు తాను హాజరయ్యా నని సిద్దిక్ తెలిపారు. ఉత్సవాల్లో కొంతమంది డ్యాన్స్ చేస్తూ కత్తి లేదా డూప్లికేట్ కత్తి వంటి వస్తువును చేతబట్టి డ్యాన్స్ చేసినట్లు తన దృష్టికి వచ్చిందని అయితే ఆ ఘటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై పోలీసులు చేపట్టే విచారణలో అసలు నిజానిజాలు తెలుతాయని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు గ్రామ పంచాయతీ పరిధిలో తాను చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ చర్యలను చూసి ఓర్వలేని కొంతమంది తనపై, తన పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని సర్పంచ్ షేక్ సిద్దిక్ ఆరోపించారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. తనపై గానీ తన పార్టీపై గానీ నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను వెంటనే మానుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి ప్రయత్నాలు కొనసాగితే చట్టపరమైన మార్గాలను ఆశ్రయించి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సిద్దిక్ హెచ్చరించారు. పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తామని విచారణ అనంతరం వాస్తవాలు ప్రజలకు స్పష్టమవుతాయని సర్పంచ్ షేక్ సిద్దిక్ పేర్కొన్నారు.



# వేడుకగా ఆర్జేసి డిగ్రీకళాశాల ఫ్రెషర్స్ డే

ఖమ్మం /అక్షిత బ్యూరో: ఆర్జేసి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే శనివారం నగరంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరయ్యారు. తొలుత ఆయన జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక ప్రకారం కష్టపడితే దేనినైనా సాధించ వచ్చన్నారు. 28 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఆర్జేసి డిగ్రీ కళాశాల తన ప్రస్థానంలో అనేక విజయాలు సాధించిందని తెలిపారు. తమ కళాశాలకు చెందిన అనేక మంది విద్యార్థులు సైంటిస్టు విద్యా కళా క్రీడా వ్యాపార రాజకీయ ప్రభుత్వ ఉద్యోగ రంగాలలో స్థిర పడి ఉన్నారని తెలిపారు. దీనితో పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత ఆర్జేసిదేనన్నారు. డిగ్రీ స్థాయిలో బహుళ జాతి కంపెనీల్లో ప్లేస్మెంట్ లు సాధించిన ఘనత కూడా తమ కళాశాలకే దక్కుతుందన్నారు. ఇప్పటి వరకు కళాశాల విద్యార్థులు సాగించిన విజయ పరంపరను ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా కొనసాగించాలని సూచించారు. దీనికి విద్యార్థులు నిరంతరం కళాశాలకు హాజరవుతూ ఉపాద్యాయులు చెప్పినదాన్ని అర్థం చేసుకుని ప్రణాళిక ప్రకారం కష్టపడితే సాధించ వచ్చన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని ఆదిశ లోనే ఇప్పటి వరకు తమ విద్యార్థులు నడుచుకున్నారని ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా ఆవిధంగా ముందుకు సాగుతూ తల్లిదండ్రుల కలల ను నెరవేర్చాలని తద్వారా మీకు పాఠాలు చెప్పిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ విద్యా సంవత్సరం పలు విభాగాలలో పరీక్షలలో గెలుపొందిన పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన కృష్ణను కళాశాల విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్ వెస్టన్ బ్రేక్ గ్రూప్ సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య ఇన్చార్జి లు ఆంజనేయులు సునంద తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన పోలీస్ సిబ్బందికి క్రీడా సామాగ్రి పంపిణీ

**జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్, ఐపీఎస్**

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో సెప్టెంబర్ 28 నుండి 30 వరకు క్లస్టర్ సి భాగంలో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్ క్రీడా పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ శాఖ తరఫున ఎంపికైన పోలీస్ సిబ్బందికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ క్రీడా సామాగ్రిని స్పోర్ట్స్ కిట్ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి, శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు విజయాన్ని, మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, ఎంపికైన క్రీడాకారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY





### తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించిన

## జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, అన్యాయంపై ఆమె సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రటైతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,పోలీస్ కార్యాలయ ఏవో కృష్ణయ్య, ఆర్ఐ జగన్, ఎస్ఐలు రమేష్, వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, గౌస్ పాషా, శివాజీలతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శిథిలా వ్యవస్థలో వాటర్ ట్యాంక్

### కొత్త వాటర్ ట్యాంక్ నిర్మించండి



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలోని లింగాల మండలం దత్తారం గ్రామంలో గత 45 సంవత్సరాల క్రితం నిర్మించిన ఓ హెచ్ ఆర్ వాటర్ ట్యాంకు పెచ్చులూడుతూ స్థితిల వేస్తకు చేరింది. ఇట్టి ట్యాంకు ఎప్పుడు కూలుతుందో ప్రమాదం జరగకముందే అట్టి థాంక్యూ కూల్చివేసి కొత్త ట్యాంకు నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఆకునూరులో భారతి కిసాన్ సంఘం జెండా ఆవిష్కరణ



**చేర్యాల,అక్షిత ప్రతినిధి:** బలరాం జయంతి ఉత్సవాల సందర్భంగా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో అంగడి బజార్ శివాజీ విగ్రహం వద్ద భారత కిసాన్ సంఘం చేర్యాల మండల అధ్యక్షులు గూడెల్లి బాల్రెడ్డి, ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటాచారి మరియు కార్యదర్శి నిమ్మ నర్సిరెడ్డి గ్రామ రైతులతో కలిసి భారత్ కిసాన్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన రైతులందరూ భారతి కిసాన్ సంఘంలో నమోదు చేసుకొని ఐక్యతగా ఉండి, మన రైతుల సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అందుకు ఈ ఐక్యతకు చిన్న పెద్ద రైతులందరూ ఒక దాటిపై రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత్ కిసాన్ సంఘం ఆకునూరు గ్రామ నూతన అధ్యక్షులు పాల సాయిలు, ఉపాధ్యక్షులు సందీటి ఎల్లారెడ్డి, మరియు రైతు సభ్యులు అల్లెపు జనార్ధన్, చిగుళ్ల బీరయ్య, బీర రాములు, బోయిని బాలయ్య, మరియు ఎం మహేందర్ రెడ్డి, కొండ పోచయ్య, కొత్త రాజయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం...నవ సమాజాన్ని నిర్మిద్దాం

### డ్రగ్స్ నిర్మూలన కోసం విశాలా భారతి పాఠశాల విద్యార్థుల భారీ ర్యాలీ...

### -పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని విశాల భారతి పాఠశాల విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం డ్రగ్స్ నిర్మూలిత అవగాహన కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్లాకార్డ్స్ తో భారి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని




ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చైతన్యక్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని, దానికోసం ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని, డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడంలో కోసం పాటుపడాలని, భాగస్వాములు కావాలని, తెలియజేశారు.డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యం శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## టీఆర్ఎస్ (డి) పార్టీ ఎన్నిక ఏదైనా పోటీకి సిద్ధం

### -టీఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** టిఆర్ఎస్ (డి) పార్టీ ఖైరతాబాద్ ఉప ఎన్నికలలో పోటీ చేస్తుంది. అదేవిధంగా నల్గొండ వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తుంది.హైదరాబాద్ -రంగారెడ్డి -మహబూబ్ నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తుంది.జిహెచ్ఎంసి ఎన్నికల్లో 150 డివిజన్లో పోటీ చేస్తుంది. సిఎంసి ఎన్నికలలో 76 డివిజన్లో పోటీ చేస్తుంది. ఎం ఎంసి ఎన్నికల్లో 74 డివిజన్లో పోటీ చేస్తుంది అని టీఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.




తెలంగాణలో 119 నియోజకవర్గాలతో పాటు 17 పార్లమెంటు స్థానాలలో పోటీ చేస్తుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు.

దసరా పండుగ రోజున 300 మందితో స్టేట్ జంబో కమిటీ 33 జిల్లా అధ్యక్షుల కమిటీ 119 నియోజకవర్గ ఇన్చార్జిల కమిటీ 612 మండల అధ్యక్షుల కమిటీని డిక్లేర్ చేస్తున్నామని నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లాయర్స్ జేఏసీ విభాగం జిల్లా అధ్యక్షులు కాంపెల్లి ప్రదీప్ కుమార్ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు పాయం పోతాయి దొర, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై షాపింగ్ మాల్ ఫెస్టివ్ ఎగ్జిబిషన్ 9వ ఎడిషన్‌ను ప్రారంభించిన టాలీవుడ్ కథానాయిక హెబ్బా పటేల్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:** హైదర్ నగర్ భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్ ఫెస్టివ్ ఎగ్జిబిషన్ 9వ ఎడిషన్‌ను టాలీవుడ్ కథానాయిక హెబ్బా పటేల్ శనివారం వైభవంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 8 వరకు ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇక్కడ ప్రదర్శించిన కలెక్షన్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయని, ఒకే చోట కుటుంబసభ్యులందరికీ కావలసిన అన్ని రకాల పండగ దుస్తులు, అత్యుత్తమ ఆఫర్లు మరియు సరసమైన ధరల్లో లభిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే




రేపు (సెప్టెంబర్ 27) ఇసిఐఎల్ లో ప్రారంభం కానున్న 10వ ఎగ్జిబిషన్ అక్టోబర్ 19 వరకు కొనసాగుతుందని వెల్లడిస్తూ,



ప్రజలందరూ ఈ ప్రదర్శనలను సందర్శించి పండగ షాపింగ్ చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు అల్పాహారం పథకం అమలు

- ప్రపంచంలో అత్యంత అరుదైన పథకం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం
- మంత్రి వివేక్ వెంకటస్వామి
- ఉపాధి ,కార్మిక ,గనుల భూగర్భ శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి
- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

**మెదక్ అక్షిత బ్యూరో:** మెదక్ పట్టణంలోనీ మార్కెట్ యార్డ్ లో నూతనంగా నిర్మించిన కేంద్రీకృత కిచెన్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి, శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలు చేస్తున్నామన్నారు.

నాణ్యమైన, పౌష్టికరమైన అల్పాహారం అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువుకోవా






లన్నారు. పాఠశాలలకు ఉదయం 8:30కి టిఫిన్ వస్తుందనీ, రాష్ట్ర వ్యాప్తంగా 36 కిచన్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు.

ఇప్పటికే 10 వేల టీచర్స్ భర్తీ చేశాం అని,మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ ను 2,500 మంది విద్యార్థులకు వచ్చే సంవత్సరం నుండి ప్రారంభిస్తామన్నారు.మెదక్ కు100 కోట్ల తో పబ్లిక్స్ స్కూల్ కూడా వచ్చిందని, తెలంగాణలో 12 తరగతి విద్యార్థుల వరకు అల్పాహార పథకాన్ని అందిస్తామన్నారు. అల్పాహార పథకం రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది విద్యార్థుల కు ఇస్తున్నాం అని, టెక్నాలజీ కోసం నూతనంగా ఏటీసీ సెంటర్ ప్రారంభించామని, అందులో శిక్షణ పొందిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా నాణ్యమైన , పౌష్టికాహారం అందించి, విద్య వైద్యం పై దృష్టి సారిస్తున్నామన్నారు.

మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ ప్రారంభించి మెదక్



విద్యార్థుల యొక్క భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అధ్యక్షులు హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ (హెచ్‌కెఎంసిఎఫ్) అధ్యక్షుడు, అక్షయ పాత్ర ఫౌండేషన్ (టిజి ౘ ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షుడు హిస్ గ్రేస్ శ్రీ సత్య గౌర చంద్ర దాస (ఎం.టెక్., ఐఐటి మద్రాస్), మాట్లాడుతూ... జిల్లాలో 30 వేల మంది విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కేంద్రీకృత కిచెన్ ను మొదట కొడంగల్ లో ప్రారంభించామన్నారు.

కొడంగల్ లో ఆదర్శంగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా కొడంగల్ పరిసర పాఠశాలలో 20% విద్యార్థులు అదనంగా పాఠశాలలో చేరుతున్నారన్నారు.కిచెన్ షెడ్ ను 40 రోజుల్లో పూర్తి చేశామన్నారు. జిల్లా ప్రజలందరూ సహకారంతో ముందుకెళ్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఫాతిమాసింగ్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సీఈఓ శ్రీ కౌంతేయదాస ప్రభుజి, పిఆర్ ఇన్చార్జి శ్రీ రవిలోచన దాస ప్రభువుజి ,మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, సంబంధిత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం సాధ్యం

**చౌటుప్పల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు**

**హక్కుల సాధన కోసం ఐలమ్మ పోరాట స్ఫూర్తిని రగిలించాలి**

**బీసీవై పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపు**

**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:** బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక, భూస్వామ్య పీడనపై పిడికిలెత్తి గర్జించిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావాలని, బహుజనులు తమ రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని బీసీవై పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.

శనివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.



చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములు, పెత్తందార్ల గడీల అహంకారాన్ని గడగడలాడించిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యాన్ని, తిరుగుబాటు చైతన్యాన్ని నింపిన ఐలమ్మ నేటి తరానికి ఆదర్శప్రాయురాలని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బహుజనులు ముందువరసలో నిలవాలని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సాధించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు ఎండి జావేద్, సర్వాలే శ్రీనివాస్, ఆడెపు భిక్షపతి, మారుతి వికాస్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ రావుల స్వామి, గౌరవ అధ్యక్షులు బొల్లారం లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మలిగే బాలకృష్ణ, మలిగే నరసింహ, మండల ఉపాధ్యక్షులు ముదిగొండ వెంకటేశం, కానుగు శివకుమార్, పెదగంటి లింగస్వామి,రజక చౌటుప్పల్ పట్టణ కమిటీ అధ్యక్షులు మలిగే జంగయ్య, మలిగే కృష్ణ, కానుగు శేఖర్, మలిగే శ్రీను, మలిగే చంద్రయ్య, బాతరాజు యాదయ్య, మలిగే శంకర్, రావుల ముత్యాలు, ఎలకరాజు అంజయ్య, బాతరాజు వెంకటేశం, గరిసె నరసింహ, బాతరాజు అశోక్, మలిగే ఫకీర్, మలిగే రాజు, మలిగే రమేష్, మలిగే గాలయ్య, మలిగే కుమార్, మలిగే యశ్వంత్ మరియు చౌటుప్పల్ మండల రజక, బహుజన సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## చాకలి ఐలమ్మ 131 జయంతి ఉత్సవాలు

### ఘనంగా నివాళులర్పించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, 62వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగుల ఆంజనేయులు

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నగరంలోని కాపువాడలో గల మడిలేశ్వరుని ఆలయం వద్ద బహుజన వీరనారి చాకలి ఐలమ్మ ఫౌండేషన్, ఉమ్మడి వరంగల్ రజక మిత్రమండలి రావుల సుదర్శన్, చీకటి వీరస్వామి, ఓరుగంటి పూర్ణ పాలడుగుల ఆంజనేయులు సంయుక్తంగా కలిసి నిర్వహించినటువంటి ఉత్సవాల కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం రజక కుల పెద్దలు ఏర్పాటు చేసినటువంటి సన్మాన కార్యక్రమంలో బిసి సబంద కులాలకు సంబంధించినటువంటి కుల పెద్దలు శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్లకు బీసీ కుల బాంధవులకు మరియు రజక సంఘం కుల పెద్దలకు స్థానిక డివిజన్ ప్రజలు ఇంతా మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటు వంటి ఫౌండేషన్ కుల సంఘం పెద్దలందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ముమ్ముందు రజక కుల సంఘం పెద్దలందరికీ నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు.

## మదర్సా మదీనతుల్ ఉలూమ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని మదరస మదీనతుల్ ఉలూమ్‌ను శనివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా మదర్సాలోని మత పెద్దలు, నిర్వాహకులు మరియు విద్యార్థులతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆత్మీయంగా మాట్లాడారు. విద్యార్థుల విద్యాభ్యాసం, మదర్సాలో అందుతున్న విద్యా సౌకర్యాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి అవసర సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో మత పెద్దలు, మదర్సా నిర్వాహకులు, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కళ్యాణపు శ్రీనివాసు మృతి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:** చేర్యాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ అనే వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కళ్యాణపు శ్రీనివాస్ అనే వ్యక్తి రహదారిపై వెళుండగా ద్విచక్ర వాహనం ఢీకొని ఘటన సీసీ కెమెరాల్లో నమోదయింది. స్థానికులు వెంటనే శ్రీనివాస్ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. శ్రీనివాసులు నిరుపేద కుటుంబానికి చెందిన వాడని రోజువారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడని స్థానికులు తెలిపారు. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న శ్రీనివాస్ మృతి చెందడంతో భార్యా దిక్కు తోచని స్థితిలో ఉన్నట్లు తెలి సింది. ఇటీవలనే శ్రీనివాస్ తండ్రి మృతి, ఈరోజు కుమారుడు దుర్మరణం చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదానికి సంబంధించిన సీసీ కెమెరా పుట్టేజి ఆధారంగా బైకు నడుపుతున్న వ్యక్తి దులిమిట్ట మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా సమాచారం, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## దాతృత్వం చాటుకున్న కౌన్సిలర్ బద్రి గాలయ్య

### -విద్యా వాలింటర్‌కు తొలి జీతం అందజేత

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపల్ లక్కారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో సుమారు 80 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు మాత్రమే ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని ఆధనముగా ఇంకొక విద్యా వాలంటీర్ ను నియమించి వారికి తన స్వంతముగా నెలసరి జీతం ఇచ్చే విదంగా స్థానిక 08 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బద్రి గాలయ్య ముందుకు వచ్చి శనివారం పాఠశాలలో విద్య వాలంటర్ విజయ కు తొలి జీతం రూ.6,000/- నగదును మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ తో కలిసి తన చేతుల మీదుగా అందజేశారు. గ్రామస్తులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, పాఠశాల హెడ్ మాస్టర్ విజయ లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుండెబోయిన కళమ్మలు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం

**తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జి బేగరి రాజు**

**రంగారెడ్డి, అక్షిత బ్యూరో:**
తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం వెట్టిచాకి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం మరిచిపోనిది అసెంబ్లీ నియోజవర్గం ఇంచార్జ్ బేగరి అన్నారు. శనివారం నాడు మొయినాబాద్ మండల చౌరస్తాలో రజక సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు చాకలి వినోద్ కుమార్, రజక సంఘం మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు,

రజక సంఘం చేవేళ్ల నియోజకవర్గం అధ్యక్షులు చాకలి



మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షులు తమ్మాలి మానేయ్య టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలిటీ మండల అధ్యక్షులు ఎండి అన్వర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కేబుల్ రాజు గార్లు మాట్లాడుతూ వరంగల్ జిల్లా పాలకుర్తి కి చెందిన చిట్యాల ఐలమ్మ 1895లో జన్మించారు భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం, కులవృత్తిని ఎంచుకొని మహిళా అంటే అబల కాదు సబల అని నిరూపించిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు ఆనాడు కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఉవ్వెతున సాగుతున్న తరుణంలో ఆంధ్ర మహాసభలో చేరి దున్నేవాడికి భూమి ఉండాలని పేదలకు లక్షల ఎకరాలను భూమి పంచిన ఘన చరిత్ర చాకలి ఐలమ్మకు ఉంది. అని నేటి సమాజానికి మహిళలకు ఆదర్శంగా మహిళ అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల భాస్కర్, పన్నగారి యాదగిరి,చాకలి శ్రీనివాస్, చాకలి మహేందర్, వాడే సంతోష్ పాల్గొన్నారు.

## మైనంపల్లి రోహిత్ నాయకత్వంలో
# మెదక్ కాంగ్రెస్‌లో కొత్త జోష్

**భారీ చేరికలకు రంగం సిద్ధం.**

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి**

**మెదక్‌లో కాంగ్రెస్‌కు నూతన శకం ప్రారంభం**

**కాంగ్రెస్‌లోకి భారీ చేరికలకు రంగం సిద్ధం**



**మెదక్,అక్షిత బ్యూరో:** మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ కార్యకలాపాలు మరింత చురుగ్గా మారుతున్నాయి. మైనంపల్లి రోహిత్ నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల్లోకి మరింత విస్తృతంగా వెళ్లేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

ఈ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాలు, సామాజిక ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రాబోయే రోజుల్లో మెదక్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేరికలు జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడం, యువత మరియు మహిళలకు ప్రాధాన్యం కల్పించడం, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించడం వంటి అంశాలపై మైనంపల్లి రోహిత్ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు దృష్టి సారిస్తున్నాయి. మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలకు రంగం సిద్ధమవుతుండటంతో స్థానిక రాజకీయ పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

# ఇన్-సర్వీస్ టెట్-2 ఫలితాల్లో ప్రతిభ చాటిన ఉపాధ్యాయుడు వి. భరత్ బాబు

**మునగాల,అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇన్-సర్వీస్ టెట్-2 ( మ్యాస్ఁడ సైన్స్) అర్హత పరీక్షలో మునగాల మండల ఉపాధ్యాయుడు ప్రతిభ చాటారు



మండల పరిధిలోని జగన్నాథపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న వక్కంతుల భరత్ బాబు 150 మార్కులకు గాను 101 మార్కులు సాధించి తన ప్రతిభను చాటారు

2002 డీఎస్సీ ఉపాధ్యాయుడైన భరత్ బాబు సాధించిన ఈ మార్కులు ఆయన నిబద్ధతకు నిదర్శనమని పలువురు కొనియాడారుప్రమోషన్ల కోసం ప్రతి ఉపాధ్యాయుడు టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) అర్హత సాధించాలని సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ఇచ్చిన నేపథ్యంలో నిర్వహించిన ఈ పరీక్షలో ఆయన విజయం సాధించడం పట్ల తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు

# రామన్నపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండల స్థాయిలో 2026 సంవత్సరానికి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను శనివారం స్థానిక మత్స్యగిరి ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా సన్మానించారు. ఎంఈఓ టి. సురేందర్ రెడ్డి అధ్యక్షతన ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల




వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొంటూ, పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నీర్నేముల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి,రామన్నపేట ఉప సర్పంచ్ మోటె రమేష్ ఎంఆర్ఓ లాల్ బహదూర్, ఎంపీడీఓ ఆవుల రాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, కె.శేఖర్, శేషాచారి, అవార్డు గ్రహీతలు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం

**మేడ్చల్,అక్షిత ప్రతినిధి:** దొరల అరాచకాలకు, నిజాం రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని కౌన్సిలర్ ఎర్రవల్లి విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరావు లు కొనియాడారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ లో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. చాకలి ఐలమ్మ చేసిన సేవలు, సాహసాలు తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి, భవాని వెంకటేష్ యాదవ్, బేగారి సురేష్, ఇమ్రాన్, రజక సంఘం సభ్యులు మునిగొండ శేఖర్, రాజు, నరసింహ, శ్రీనివాస్, మురళి, సదానంద్, నవీన్, సోను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాటం ప్రపంచానికి స్ఫూర్తి

**జయంతి సందర్భంగా 15 వ బెటాలియన్ అదనపు కమాండెంట్ ఎన్.పెదబాబు..**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** 15వప్రత్యేక పోలీసు పటాలము, బి.గంగారం,సత్తుపల్లి నందు చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాలపు కమాండెంట్ ఎన్. పెద్ద బాబు పాల్గొని చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంటేనే ఒక తెగువ,ఒక పోరాటం అటువంటి తెలంగాణలో 1949వ సంవత్సరములో జరిగిన ప్రజా ఉద్యమము భారతదేశములోనే ఒక కీలక ఘట్టం ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం ప్రపంచ దృష్టినే ఆకర్షించిందంటే సామాన్యురాలైన చాకలి ఐలమ్మ పోరాటం,ఆమె చూపించిన తెగువ సాయుధ పోరాటానికి ఎంతగానో స్ఫూర్తినిచ్చిందని అటువంటిపోరాట యోధురాలైన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుపుకోవడం ఎంతగానో సంతోషాన్నిస్తుందన్నారు. అటువంటి మహనీయురాలి ఆశయసాధనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ ఎ.అంజయ్య, అసిస్టెంట్ కమాండెంట్ బి.వేణుగోపాల రెడ్డి, ఆర్ ఐ లు,పరిపాలన అధికారులు, ఆర్ఎస్ఐ లు, పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**మునగాల, అక్షిత న్యూస్:** వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను మునగాల రజక సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు తంగెళ్ల నాగేశ్వరరావు నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తంగెళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచారని అన్నారుఅణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం




సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల నాగేశ్వరరావు, తంగెళ్ల పాపారావుతంగెళ్ల శివతంగెళ్ల వెంకన్న, తంగెళ్ల గోవిందు, తంగెళ్ల సాంబగరపాకుల నాగరాజుతంగెళ్ల సందీప్ బ్యాటరీ వెంకటేశ్వర్లు, సిద్ధుల శ్రీనివాస్ తంగెళ్ల శ్రీనుతంగెళ్ల వెంకన్న (ఆటో) తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిదాయకం

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి, అక్షిత బ్యూరో:**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమం బలోపేతమైందని, తద్వారా లక్షలాది ఎకరాల భూమి పేద ప్రజలకు పంపిణీ అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వంటి మహనీయుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ 1895లో జన్మించి 1985లో మరణించిన వీరనారి చాకలి ఐలమ్మ తన జీవితంలో అనేక కష్టాలను, అణచివేతలను ఎదుర్కొని ప్రజల కోసం పోరాడారని తెలిపారు. పాలకుర్తి ప్రాంతంలో కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేస్తూ, తన పంటను దోపిడీ చేసేందుకు ప్రయత్నించిన దొరల ఎదుట ధైర్యంగా నిలబడి తన హక్కుల కోసం పోరాడిన వీరవనితగా ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.

చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మాత్రమే కాకుండా, నేటి తరానికి దిక్సూచిగా నిలిచిన స్ఫూర్తిదాత అని మల్లేష్ యాదవ్ కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తితో యువత తప్పుడు మార్గాలకు దూరంగా ఉండి, సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తూ సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేసు రామ్, రజక సంఘం నాయకులు అజయ్, దశరథ్, శ్రీరాములు, వడ్డెర సంఘం నాయకులు వరికుప్పల సుధాకర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ ఆంజనేయులు, బీసీ సంఘం నాయకులు అచ్చన నరసింహ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛలో యాదగిరిగుట్ట

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**
నేడు 27న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపట్టిన ఛలో యాదగిరిగుట్టలో జరిగే ప్రభుత్వానికి కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం చేర్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య



గౌడ్, అందె అశోక్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన చేర్యాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు కార్యదర్శులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు, కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చినటువంటి , హామీలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయటానికి కేశవరావు కమిటీ వేసి నందులకు ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉద్యమం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం అదేవిధంగా 9వ వార్షికోత్సవం, సందర్భంగా కేశవరావు కమిటీ సభ్యులకు తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాటం చేసిన నాయకులను, ఆహ్వానించడం జరిగిందని వారు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులు పాల్గొనాలని, తెలంగాణ ఉద్యమకారుల పోరం 9వ వార్షికోత్సవ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మహమ్మద్ జహీరుద్దీన్, బండోజు భాస్కర్, ఆరుట్ల బాల నరసయ్య, 1969 ఉద్యమకారులు అంబటి నరసయ్య, తెలంగాణ అభ్యుదయ సినీ గేయ రచయిత, కవి గణయాది, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, యాకూబ్, లక్ష్మణ్, ఉపేందర్ వెంకయ్య, ఇన్నారెడ్డి, సంతోష్, నర్సయ్య, మరియు ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నాయకుడు ఇప్పకాయల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక “పార్ట్ టైం ఫ్యాకల్టీ” నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**భద్రాచలం, అక్షిత న్యూస్:** 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ఖమ్మం రీజియన్ లోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో తాత్కాలిక ప్రతిపాదికన పనిచేయుటకు ( పార్ట్ టైం ఫ్యాకల్టీ)గా, అభ్యర్థులు పీజీ లో 55 శాతం మార్కులతో ఏదైనా యూనివర్సిటీ నుండి బీఈడీ పూర్తి చేసి న అర్హులైన గిరిజన అభ్యర్థులునుండి దరఖాస్తులు కోరుతున్నట్లు భద్రాచల ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు..



ఖమ్మం ,కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఖాళీల వివరాలు....

మహిళలు :- జె ఎల్ తెలుగు 01. జనరల్: జె ఎల్ తెలుగు 01 , గణితం 02 ,
ఫిసిక్స్ 01, మొత్తం = 5 పోస్టులు ఖాళీలను భర్తీ చేయుటకు ఖమ్మం భద్రాది కొత్తగూడెం జిల్లాల అభ్యర్థులు నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు... అభ్యర్థులు తమ దరఖాస్తులను విద్యార్హతల ధృవ పత్రములు జిరాక్స్ కాపీలు జత పరిచి నేరుగా

తేదీ, 26-09-2026. ఉదయం 10.00 గంటల నుండి 28-09-2026 సాయంత్రం 05.00 గంటల- వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయము (గురుకులం), ఐటీడీఏ ,భద్రాచలం కార్యాలయ పని దినాలలో

అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులతో అప్లై చేసుకోవాలని ఆయన సూచించారు..

పూర్తి వివరాలకు ఈ క్రింది చరవాణి (ఫోన్) 8500136628 సంప్రదించాలని సూచించారు

# క్రైస్తవ శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలి

**కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, సెప్టెంబర్ 26:** చిలుకనగర్ డివిజన్‌లోని క్రైస్తవ శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర రెడ్డి సమక్షంలో చిలుకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణకు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎంఎంసీ పరిధిలో విజయవంతంగా నిర్వహించేందుకు నిరంతరం పర్యవేక్షణ చేసిన కమిషనర్ టి. వినయ్ కృష్ణను మందముల పరమేశ్వర రెడ్డి సమక్షంలో ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ సన్మానించారు. అనంతరం చిలుకనగర్ డివిజన్‌లోని క్రైస్తవ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాల కొరత కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. శ్మశానవాటికలో అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ టి. వినయ్ కృష్ణ సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంపల్లి బాల్‌రాజ్, బీరపగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆగం రెడ్డి, రామాంతపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రఫీక్, చిలుకనగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లపు శ్రీకాంత్ యాదవ్, బలరాం, లోకయ్య, కిరణ్, చిలుకనగర్ క్రైస్తవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మారపాక నాగయ్య, గాంధీ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

**గుడిపల్లి, అక్షిత ప్రతినిధి:** గుడిపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను రజక సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు పాల్గొని చాకలి



ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా ధైర్యానికి, సామాజిక సమానత్వానికి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రజక సొసైటీ సభ్యులు, గ్రామస్థులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లను సందర్శించిన బీజేపీ నాయకులు

**మేడ్చల్,అక్షిత ప్రతినిధి:** బీజేపీ ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని ఎల్లంపేట్, బండమాదారం వార్డులలో అంగన్వాడీ సెంటర్లను బిజెపి నాయకులు సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారానే గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందుతోందనే విషయాన్ని తెలియజేస్తూ, సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లను, ఆశా వర్కర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేటట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు



శ్రీశైలం యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, కౌన్సిలర్లు అర్చన శ్రీనివాస్, మహేశ్వరి రాజేష్, శారద రాజు నాయక్, జనరల్ సెక్రెటరీ కంచగంట మహేష్, సీనియర్ నాయకులు పోచయ్య ముదిరాజ్, పుష్ప మల్లారెడ్డి, నాగేష్ ముదిరాజ్ రవి నాయక్, లక్ష్మణ్, హరి ప్రసాద్ గౌడ్, నాగార్జున రెడ్డి, చంద్రం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ హిజ్రాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**హిజ్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మీడియా సమావేశం**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** హిజ్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉమ్మడి శామీర్ పేట్ మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో హిజ్రాలు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. సమాజంలో ఆగడాలకు పాల్పడుతున్నది స్థానికేతర హిజ్రాలేనని, నగరం చుట్టుపక్కల అడ్డగోలుగా నకిలీ హిజ్రాలు పుట్టుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి మితిమీరిన ఆగడాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. వీరి వల్లే సమాజంలో స్థానిక హిజ్రాలకు గుర్తింపు దక్కడం లేదని ఆగ్రహం చెందారు. శుభకార్యాల సీజన్ లో మాత్రమే వచ్చి వెళ్లే స్థానికేతర హిజ్రాల వల్ల స్థానిక హిజ్రాలు మనుగడకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. నిజమైన స్థానిక హిజ్రాల కడుపు కొట్టొద్దని ఆవేదన చెందారు. ఈ మీడియా సమావేశం లో హిజ్రాలు సూరారం మహాలక్ష్మి, కుత్బుల్లాపూర్ భాగ్యశ్రీ యాదవ్, హైటెక్ సిటీ సెల్వి, మూడు చింతలపల్లి సంధ్య, శామీర్‌పేట సాయి సిరి, సూరారం అంజలి, కోమలి, లావణ్య, మేడ్చల్ నవ్య లు పాల్గొన్నారు.



